www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

## విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,70306545

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

సంపుటి - 2 సంచిక -190 శనివారం 21 సెప్టెంబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## రేవంత్‌రెడ్డికి సుప్రీంలో ఊరట..




ఓటుకు నోటు కేసు: బీఆర్ఎస్ నేతల పిటిషన్ ను తోసిపుచ్చిన కోర్టు
కేసు విచారణను వేరే కోర్టుకు బదిలీ చేయాలంటూ జగదీశ్‌రెడ్డి పిటిషన్

2లో.

## దేశంలో తెల్లరేషన్ కార్డుల సంఖ్య తగ్గాలి : ఈటల






## సింగరేణి కార్మికులకు బోనస్
# 796 కోట్లు

హైదరాబాద్, సెప్టెంబరు 20(ప్రజావినికిడి,:
సింగరేణి బొగ్గు గనుల్లో పనిచేస్తున్న కార్మికులకు సీఎం రేవంత్ రెడ్డి భారీ బోనస్ ప్రకటించారు.. ప్రతి కార్మికుడికి లక్షా 90 వేల రూపాయలు బోనస్ ఇస్తున్నామని, అంటే గతేడాది కంటే 20 వేలు అధికంగా అంది కార్మికులకు దసరా బోనస్‌ను ముందుగానే ప్రకటిస్తున్నామని వెల్లడించారు.దసరా పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కార్మికులకు తీపి కబురు తెలిపింది. గత ఆర్థిక సంవత్సరం (2023-24) సింగరేణి సాధించిన 4701 కోట్ల రూపాయల లాభాలలో సంస్థ వ్యాపార విస్తరణ ప్రణాళికల కోసం రూ.2,289 కోట్ల కేటాయించగా.. మిగిలిన 2412 కోట్ల రూపాయలపై 33 శాతాన్ని లాభాల వాటా బోనస్ గా కార్మికులకు చెల్లించనున్నట్లు సిఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రకటించారు.

మిగతా 2లో.

## వైద్య ఆరోగ్య పరిస్థితులపై
# బీఆర్ఎస్ కమిటీ

రాజయ్య నేతృత్వంలో
ముగ్గురు సభ్యులతో కమిటీ
కమిటీలో రాజయ్యతో పాటు
డాక్టర్ సంజయ్, డాక్టర్ ఆనంద్
ఆసుపత్రులను సందర్శించి
ప్రభుత్వానికి నివేదిక
ఇవ్వనున్న కమిటీ



హైదరాబాద్ సెప్టెంబరు 20(ప్రజావినికిడి,:
తెలంగాణ రాష్ట్రంలో వైద్య ఆరోగ్య పరిస్థితులు దిగజారిపోయాయంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముగ్గురితో పార్టీ కమిటీని నియమించారు. ప్రభుత్వ ఆసుపత్రులు, రాష్ట్రంలోని వివిధ ఆసుపత్రులను ఈ బీఆర్ఎస్ కమిటీ సందర్శించి ప్రభుత్వానికి నివేదికను అందించనుంది. మాజీ ఉపముఖ్యమంత్రి డాక్టర్ టి.రాజయ్య ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీలో రాజయ్యతో పాటు డాక్టర్ సంజయ్, డాక్టర్ ఆనంద్ మెతుకు ఉన్నారు.ఈ మేరకు బీఆర్ఎస్ ట్వీట్ చేసింది. గాంధీ ఆసుపత్రిలో మాతా శిశు మరణాలతో పాటు రాష్ట్రంలో నెలకొన్న దుర్భరమైన వైద్య ఆరోగ్య పరిస్థితుల పతనంపై బీఆర్ఎస్ ఒక నిజనిర్ధారణ, అధ్యయన కమిటీని ఏర్పాటు చేసిందని, ఈ మేరకు కేటీఆర్ ఒక ప్రకటనను విడుదల చేశారని వెల్లడించింది.పార్టీ ఏర్పాటు చేసిన ఈ కమిటీలో మాజీ ఉప ముఖ్యమంత్రి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ రాజయ్య తో పాటు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఉంటారని ఆ ట్వీట్ లో పేర్కొంది.డాక్టర్ రాజయ్య ఆధ్వర్యంలో ఈ కమిటీ... గాంధీ ఆసుపత్రితో పాటు రాష్ట్రంలోని పలు ఆసుపత్రులను సందర్శించి అక్కడి పరిస్థితులను అధ్యయనం చేసి నిర్మాణాత్మకమైన సూచనలతో కూడిన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందిస్తుందని వివరించింది.

# హైడ్రాకు ఫుల్ పవర్స్

169 మంది అధికారులు, 964 మంది ఔట్‌సోర్సింగ్ సిబ్బంది
రైతులకు సన్న వడ్లపై రూ.500 బోనస్ ఇవ్వాలని నిర్ణయం
మూడు వర్సిటీలకు పేర్లు మారుస్తూ నిర్ణయం
తెలంగాణ కేబినేట నిర్ణయాలు వెల్లడించిన మంత్రులు



హైదరాబాద్ , సెప్టెంబరు 20(ప్రజావినికిడి,:
:హైడ్రాకు పూర్తి స్వేచ్ఛ ఉండేలా నిబంధనలు సడలిస్తూ తెలంగాణ కేబినేట్ నిర్ణయించింది. హైడ్రాకు అవసరమైన సిబ్బందిని వివిధ విభాగాల నుంచి డిప్యుటేషన్‌పై కేటాయించనున్నారు. 169 మంది అధికారులు, 964 మంది ఔట్‌సోర్సింగ్ సిబ్బంది కేటాయింపు చేయాలని నిర్ణయించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన తెలంగాణ మంత్రివర్గ సమావేశం జరిగింది. భేటీ అనంతరం కేబినెట్ నిర్ణయాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి మీడియాకు వెల్లడించారు.చెరువులు, కుంటలతో పాటు ప్రభుత్వ స్థలాలను అడ్డగోలుగా ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకునేలా హైడ్రాకు అధికారాలు ఇవ్వనుంది.

మిగతా 2లో.



2లో.

## లడ్డూ విషయం ప్రతి భక్తుడినీ బాధపెడుతోంది

తిరుపతి లడ్డూ వివాదంపై తీవ్రంగాద
స్పందించిన రాహుల్ గాంధీ
శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వార్తలపై
రాహుల్ గాంధీ ఆందోళన
ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది భక్తులకు
వెంకటేశ్వరస్వామి ఆరాధ్య దైవమన్న రాహుల్



2లో.

## తెలంగాణలో ఇచ్చిన హామీలేమయ్యాయి?

విద్వేష దెయ్యం' ఆ పార్టీలో ప్రవేశించింది
అబద్ధం, ద్రోహం.. కాంగ్రెస్ లక్షణాలు
తెలంగాణ సమాజానికీ ఆ పార్టీ ద్రోహం
నిప్పులు చెరిగిన ప్రధాని నరేంద్ర మోదీ



## నీట్ కౌన్సెలింగ్‌లో ఉపశమనం

తెలంగాణ విద్యార్థులకు ఊరట..
హైకోర్టుకెళ్లినవారు కౌన్సెలింగ్‌కు హాజరవ్వొచ్చు

2లో.

# అలైన్‌మెంట్ మార్పు వెనుక అరాచకం

: మాజీ మంత్రి వేముల
ట్రిపుల్ఆర్ దక్షిణ భాగంలో రేవంత్ సర్కారు భూ దందాలు

హైదరాబాద్: , సెప్టెంబరు 20(ప్రజావినికిడి,:
రీజనల్ రింగు రోడ్డు (ట్రిపుల్ ఆర్) దక్షిణ భాగంలో అలైన్‌మెంట్ మార్పుతో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం భూ దందాలకు తెరలేపుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ఆరోపించారు.
కాంగ్రెస్ నేతల సొంత లాభం కోసం అలైన్‌మెంట్ మార్చు తూ పేదల భూముల నుంచి రోడ్డును తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అలైన్‌మెంట్ మా ర్పు వెనకాల దందాలు, అరాచకాలు ఎవరి కోసం జరుగుతున్నాయో ప్రభుత్వం చెప్పాలన్నా రు.
అలైన్‌మెంట్ మార్పుపై ప్రజలకు ఉన్న అనుమానాలను సీఎం రేవంత్ నివృత్తి చేయాలన్నా




రు. పార్టీ నేతలు శుభప్రద్ పటేల్, కిషోర్, రాకేశ్‌కుమార్ తదితరులతో కలసి వేముల ప్రశాంత్‌రెడ్డి శుక్రవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. రీజనల్ రింగు రోడ్డు ఉత్తరభాగం అలైన్‌మెంట్ ఇప్పటికే అమోదం పొందగా, గతంలోనే ఖరారు చేసిన దక్షిణ భాగం అలైన్‌మెంట్‌కు కేంద్రం ఆమోదం లభించాల్సి ఉందన్నారు.ఫోర్త్‌సిటీ సౌలభ్యం పేరిట సాగర్ రోడ్డు, శ్రీశైలం రోడ్డులో 4 కిలోమీటర్లు మార్చడంతో పాత, కొత్త అలైన్‌మెంట్‌ల మధ్య 10 నుంచి 12 కిలోమీటర్లకు దూరం పెరిగిందని ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. ఆమన్‌గల్ మండలం కుందారంలో పేదలు సా గు చేసుకుంటున్న 400 ఎకరాల భూమిని రాజవంశీయులతో బేరం చేసుకుని కాంగ్రెస్ నేతలు 'బిగ్ బ్రదర్స్'అండతో లాక్కుంటున్నారని ఆరోపించారు. మాడుగులలో సీఎం బంధువుల భూ ముల్లో ఏం జరుగుతుందో చెప్పాలని, ఓ కాంగ్రెస్ ఎమ్మెల్యేకు లబ్ధి జరిగేలా అలైన్‌మెంట్ మా రిందన్నారు. బిగ్ బ్రదర్స్‌తో పాటు కాంగ్రెస్‌కు చెందిన ఓ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ, మాజీ మంత్రి, కాంగ్రెస్ నేతలకు మేలు చేసేలా చేవెళ్ల మా ర్గంలో అంగడి చిట్టెంపల్లి నుంచి 5 కిలోమీటర్లు జరిపి మన్నెగూడ క్రాస్ రోడ్‌కు అలైన్‌మెంట్ మా ర్చారన్నారు.

# సింగరేణి కార్మికులకు బోనస్

**(మొదటి పేజీ తరువాయి)**

రాష్ట్ర మంత్రిమండలి సభ్యులతో కలిసి నేడు సచివాలయంలో లాభాల బోనస్ను ప్రకటించారు. 33 శాతం వాటా కింద రూ.796 కోట్లను కార్మికులకు లాభాల వాటా గా చెల్లిస్తుండగా ఒక్కొక్క కార్మికుడు సగటున రూ. 1,90,000 వరకు అందుకోనున్నాడు. సింగరేణి చరిత్రలో ఇదే అత్యధిక లాభాల వాటా బోనస్ గా నిలువ నుంది. అలాగే సింగరేణి చరిత్రలో తొలిసారిగా సంస్థ లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కూడా లాభాల బోనస్ ను వర్తింపజేస్తున్నట్లు తెలిపారు.

గతం కన్నా 85 కోట్లు అధికం.. 2022 -23 ఆర్థిక సంవత్సరంలో లాభాల వాటా కింద ప్రకటించిన 32 శాతం తో రూ.711 కోట్లను కార్మికులకు పంపిణీ చేయగా ఇప్పుడు 33%తో రూ.796 కోట్లు పంపిణీ చేస్తున్నారు. ఇది అప్పటి కన్నా 85 కోట్లు అధికం. అప్పుడు కార్మికులు సగటున ఒక లక్ష 70 వేల రూపాయలు లాభాల బోనస్ గా అందుకోగా ఇప్పుడు సగటున ఒక లక్ష 90 వేల రూపాయలు అందుకోబోతున్నారు.గత ఆర్థిక సంవత్సరం సంస్థలో అత్యధికంగా 700 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరపడంతో ఎప్పుడూ లేనంతగా రూ.4701 కోట్ల నికర లాభాలను కంపెనీ ఆర్జించింది.నాడు లాభాల బోనస్ రూ.2782%ఔ% నేడు దాదాపు 2 లక్షలు 1990 దశకంలో తీవ్ర నష్టాల్లో ఉన్న సింగరేణి సంస్థను కార్మికులు, అధికారులు సమష్టిగా కృషి చేసి లాభాల బాట పట్టించారు.

. ఈ నేపథ్యంలో కార్మికులకు లాభాల్లో వాటా ఇచ్చి ప్రోత్సహించాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయించింది. 1999 -2000 సంవత్సరం లో తొలిసారిగా నాడు వచ్చిన 300 కోట్ల రూపాయల లాభాల్లో 10% అనగా 30 కోట్లను లాభాల వాటా బోనస్ గా ప్రకటించారు. నాడు కంపెనీలోఉన్న ఒక లక్ష 8 వేల మంది కార్మికులకు ఒక్కొక్కరికి సగటున 2,782 రూపాయలను లాభాల వాటాగా పంపిణీ చేశారు.

ఈ సాంప్రదాయం దేశంలోని ఏ ప్రభుత్వ రంగ సంస్థలోనూ లేదు.. నాటి నుంచి సింగరేణి సంస్థ వరుసగా లాభాలు సాధిస్తూ దేశంలోనే అగ్రస్థాయి సంస్థగా నిలుస్తూ వస్తోంది. దీనితో లాభాల వాటా బోనస్ను ప్రతీ ఏడాది పెంచుతూ కార్మికులకు పంపిణీ చేస్తున్నారు. 2013-24లో లాభాల బోనస్ 20 శాతాని కి పెరిగింది. అప్పుడు సగటున కార్మికుడు 13,751 రూపాయలు లాభాల వాట బోనస్ గా స్వీకరించాడు. 2021- 22 నాటికి ఇది 30 శాతానికి చేరుకోగా సగటున కార్మికుడికి సుమారు 90 వేల రూపాయల వరకు లాభాల వాటా అందింది.

ఈ ఏడాది సింగరేణి చరిత్ర లోనే అత్యధికంగా 33 శాతం లాభాల వాటా బోనస్ గా ప్రకటించడం వలన మస్టర్లు అధికంగా ఉన్న కార్మికులు 2.5 లక్షలకు పైగా బోనస్ అందుకునే అవకాశం ఉంది. అయితే సగటున మాత్రం 1,90,000 రూపాయలను కార్మికులు అందుకోనున్నారు.

.తొలిసారిగా పొరుగు సేవల సిబ్బందికి కూడా బోనస్%ఔ% సింగరేణి కాలరీస్ చరిత్రలో తొలిసారిగా ఈ ఏడాది పొరుగు సేవల కింద పని చేస్తున్న కాంట్రాక్టు, ఒప్పంద కార్మికుల కూడా లాభాల బోనస్ను చెల్లించాలని నిర్ణయించినట్లు %జ% భట్టి విక్రమార్క మల్లు ప్రకటించారు.. కంపెనీ లో 25 వేల మంది వరకు కాంట్రాక్టు, పొరుగు సేవల సిబ్బంది పనిచేస్తున్నారు. వీరిలో గత ఆర్థిక సంవత్సరంలో నిర్ణీత మస్టర్లు పూర్తి చేసిన వారికి నిబంధనల ప్రకారం బోనస్ను చెల్లించనున్నారు. సగటున రూ.5 వేల వరకు లాభాల బోనస్ను కాంట్రాక్టు కార్మికులు పొందే అవకాశం ఉంది.

ఈ ఏడాది వచ్చిన 4701 కోట్ల రూపాయల లాభాలలో 2289 కోట్ల రూపాయాలను కంపెనీ విస్తరణ , అభివృద్ధి పనుల కోసం కేటాయిస్తున్నట్లు భట్టి తెలిపారు. కంపెనీ ఆర్థిక సుస్థిరత, భవిష్యత్ కోసం రాష్ట్ర ప్రభుత్వ మార్గ నిర్దేశంలో బహుముఖ వ్యాపార విస్తరణ చర్యలు చేపడుతున్నట్లు ప్రకటించారు.. ఇందులో భాగంగా సోలార్ విద్యుత్ను 1,000 మెగావాట్లకు పెంచాలని, రామగుండంలో 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని, ప్రస్తుత 1200 మెగావాట్ల సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో మరో 800 మెగావాట్ల సామర్థ్యం కల సూపర్ క్రిటికల్ థర్మల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని, రామగుండంలో తెలంగాణ జెన్కో భాగస్వామ్యంలో 800 మెగావాట్ల ప్లాంట్ను ,ఒడిశాలో 2400 మెగావాట్ల సామర్థ్యం కలిగిన సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, దీనికి సంబంధించి ప్రణాళికలను రూపొందించి ముందుకెళ్తున్నట్లు తెలిపారు..ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రులు రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీతక్క, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, ఎమ్మెల్యేలు గడ్డం వివేక్, గడ్డం వినోద్, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ప్రేంసాగర్ రావు, ప్లానింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ చిన్నారెడ్డి, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రాతినిధ్య సంఘ నాయకులు జనక్ ప్రసాద్, అధికారుల సంఘం నాయకులు లక్ష్మీ పతి గౌడ్, జీఎంలు సుభానీ, రవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.సింగరేణి కార్మికులకు లాభాల వాటా ను ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కి, ఉప ముఖ్యమంత్రి కి కార్మికుల తరఫున సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ కృతజ్ఞతలు తెలిపారు. సింగరేణి సంస్థలో గల 41,500 మంది కార్మికులు, అధికారులకు ఈ బోనస్ ను దసరా పండుగకు ముందు చెల్లించేందు ఏర్పాట్లు చేయాలని ఆయన సిబ్బంది, ఆర్థిక శాఖలకు ఆదేశాలు జారీ చేశారు. ..

# హైడ్రాకు ఫుల్ పవర్స్

**(మొదటి పేజీ తరువాయి)**

హైడ్రాకు పూర్తి స్వేచ్ఛ ఉండేలా నిబంధనలు సడలిస్తూ తెలంగాణ కేబినేట్ నిర్ణయించింది. హైడ్రాకు అవసరమైన సిబ్బందిని వివిధ విభాగాల నుంచి డిప్యుటేషన్పై కేటాయించనున్నారు. 169 మంది అధికారులు, 964 మంది ఔట్సోర్సింగ్ సిబ్బంది కేటాయింపు చేయాలని నిర్ణయించారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అధ్యక్షతన తెలంగాణ మంత్రివర్గ సమావేశం జరిగింది. భేటీ అనంతరం కేబినెట్ నిర్ణయాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, ఉత్తమ్ కుమార్రెడ్డి మీడియాకు వెల్లడించారు.చెరువులు, కుంటలతో పాటు ప్రభుత్వ స్థలాలను అడ్డగోలుగా ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకునేలా హైడ్రాకు అధికారాలు ఇవ్వనుంది. ఇంకోవైపు ఎన్నికల హామీ మేరకు రైతులకు సన్న వడ్లపై రూ.500 బోనస్ ఇచ్చే అంశంపై కూడా మంత్రివర్గం చర్చించింది. ఈ ఏడాది నుంచే సన్న వడ్లపై బోనస్ ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. దీంతోపాటు మూడు యూనివర్సిటీల పేర్లు మార్చుతూ ప్రభుత్వం నిర్ణించింది. కోఠీ మహిళా యూనివర్సిటీ పేరును చాకలి ఐలమ్మ యూనివర్సిటీగా, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును సురవరం ప్రతాప్ రెడ్డి విశ్వవిద్యాల యం, టెక్స్టైల్స్ అండ్ హ్యాండ్లూమ్స్ యూనివర్సిటీకి కొండ లక్ష్మణ్ బాపూజీ యూనివర్సిటీగా మార్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఓఆర్ఆర్ లోపల 27 అర్బన్, లోకల్ బాడీలు ఉన్నాయి. 51 గ్రామ పంచాయతీలను కోర్ అర్బన్లో విలీనం చేయాలన్న నిర్ణయానికి కేబినేట్ ఆమోదం తెలిపింది. ఆర్ఆర్ఆర్ దక్షిణభాగం అలైన్మెంట్ ఖరారుకు కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఆర్అండ్బీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆధ్వరయంలో 12 మందితో కమిటీ ఏర్పాటు కానుంది. కమిటీ కన్వీనర్గా ఆర్అండ్బీ ప్రిన్సిపల్ సెక్రటరీ ఉంటారు. పోలీసు ఆరోగ్య భద్రత స్కీమ్ ఎస్పీఎల్కు కూడా వర్తించనుంది. మనోహరా బాద్లో 72 ఎకరాల్లో లాజిస్టిక్ పార్క్ ఏర్పాటుకు ఆమోదం ఇచ్చారు. 8 వైద్య కళాశాలల్లో బోధన, బోధనేతర సిబ్బంది నియామకం చేయనున్నారు. 3వేలకు పైగా పోస్టులకు త్వరలోనే నోటిఫికేషన్ ఇవ్వాలని నిర్ణయించారు. ఖమ్మం జిల్లాలో 58 ఎకరాల్లో పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు ఆమోదం లభించింది. ములుగు జిల్లా ఏటూరునాగారం ఫైర్ స్టేషన్కు 34 మంది సిబ్బంది మంజూరు చేసిటన్లు వెల్లడించారు. కోస్గి ఇంజినీరింగ్ కళాశాల, హాకీంపేటలో జూనియర్ కళాశాల మంజూరు ఇచ్చారు. ఎస్ఎల్బీసీకి సంబంధించిన 4637 కోట్ల రూపాయల రివైజ్డ్ ఎస్టిమేట్ పనులకు కేబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డి వెల్లడించారు. సెప్టెంబర్ 2027 వరకు ఎస్ఎల్బీసీ పనులు పూర్తి చేసి ప్రాజెక్టును ప్రారంభిస్తామన్నారు. ఎస్ఎల్బీసీ నుంచి ప్రతీ రోజు 4వేల క్యూసెక్కులు.. సంవత్సరానికి 30 టీఎంసీల నీళ్లు 4 లక్షల ఎకరాలకు నీళ్లు వస్తాయన్నారు. ఎస్ఎల్బీసీ పనులు తాను ఇరిగేషన్ మంత్రిగా ఉండగా పూర్తి కావడం ఎంతో ఆత్మ సంతృప్తినిస్తుందన్నారు. కాళేశ్వరం మీద లక్ష కోట్లు ఖర్చు పెడితే లక్ష ఎకరాలకు నీళ్లు రాలేదు. కానీ ఎస్ఎల్బీసీ పనులకు 4 వేల కోట్లు ఖర్చు చేస్తే 4 లక్షల ఎకరాలకు నీళ్లు వస్తాయన్నారు. 40 కిలోమీటర్ల పనుల్లో ఇంకా 9 కిలోమీటర్లు సొరంగం పూర్తి చేయాల్సి ఉందన్నారు. 20 నుంచి 30 నెలల్లో పనులు పూర్తి అవుతాయన్నారు. ఈ ఖరీఫ్ పంట నుంచే సన్న ధాన్యంకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలని

నిర్ణయించామన్నారు. జనవరి నుంచి అన్ని రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం సరఫరా చేస్తామన్నారు. నల్గొండ జిల్లా ప్రజలకు మంచి రోజని.. కేసీఆర్ అసెంబ్లీలో ఎస్ఎల్బీసీ గురించి వ్యంగ్యంగా మాట్లాడారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. ఎ÷-లోరైడ్ కు శాశ్వత పరిష్కారం ఎస్ఎల్బీసీ అని వెల్లడించారు. గతంలోనే మేనిఫెస్టోలో ఎస్ఎల్బీసీ పూర్తి చేసి పొలాలకు నీళ్లు ఇస్తామని చెప్పామన్నారు. శ్రీశైలంలో డెడ్ స్టోరేజ్ ఉన్న గ్రావిటీ ద్వారా నీళ్లు ఇవ్వొచ్చన్నారు. 24 నెలల్లో పనులు పూర్తి చేసేలా కంపెనీ ప్రతినిధులతో మంత్రులు చర్చించారన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయ్యేలా తనను అమెరికా పంపి సంబంధిత అధికారులతో సమావేశాలు నిర్వహించేలా చేశారన్నారు. మిషన్ భగీరథలో నల్గొండ జిల్లాలో 4 వేల కోట్ల అవినీతి జరిగిందన్నారు.

# తెలంగాణలో ఇచ్చిన హామీలేమయ్యాయి?

వార్ధా,, సెప్టెంబరు 20ప్రజావినికిడి,: కాంగ్రెస్ పార్టీపై ప్రధాని మోదీ నిప్పులు చెరిగారు. ఆ పార్టీని తుక్డే తుక్డే గ్యాంగ్, అర్బన్ నక్సలైట్లే నడిపిస్తున్నారని, వీరంతా అత్యంత అవినీతిపరులని, విభజనవాదులని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 138 ఏళ్ల వయసున్న కాంగ్రెస్ పార్టీ చివరకు గణపతిని పూజించినా ద్వేషిస్తోందని అన్నారు. "ఈ రోజు మీరు చూస్తున్న కాంగ్రెస్ పార్టీ.. నాడు మహాత్మాగాంధీ వంటి గొప్ప నాయకులు కలిసి నడిచిన పార్టీ కాదు" అని వ్యాఖ్యానించారు. 'పీఎం విశ్వకర్మ' పథకాన్ని ప్రారంభించి ఏడాది పూర్తయిన సందర్భంగా మహారాష్ట్రలోని వార్ధాలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "కాంగ్రెసలోకి విద్వేషమనే దెయ్యం ప్రవేశించింది. ఆ పార్టీలో దేశ భక్తి అనే ఆత్మ నశించిపోయింది.విదేశాల్లో మాట్లాడుతున్న ఆ పార్టీ నాయకులు(రాహుల్గాంధీ పేరు ప్రస్తావించకుండా) భారత వ్యతిరేక ఎజెండాను ఎంచుకున్నారు. అవినీతిమయమైన పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్సే. అత్యంత అవినీతిమయమైన కుంటుంబం ఏదైనా ఉంటే అది రాచరిక కుటుంబమే(గాంధీల కుటుంబం). గణపతిని పూజించడాన్నీ వారు జీర్ణించుకోలేకపోతున్నారు. నేను గణపతిని పూజించేందుకు వెళ్తే.. తమ బుజ్జగింపు రాజకీయాల కోసం దానిపై కూడా కాంగ్రెస్ విమర్శలు చేసింది. కర్ణాటక(కాంగ్రెస్ ప్రభుత్వం)లో గణపతిని జైల్లో పెట్టారు. మరో గణపతి విగ్రహాన్ని పోలీసు జీపు ఎక్కించారు. గణపతిని ఇంతలా అవమానించినా మహారాష్ట్రలోని కాంగ్రెస్ మిత్రులు శివసేన(యూబీటీ), ఎన్సీపీ(ఎస్పీ)లు నోటికి తాళాలు వేసుకున్నాయి. వారి ద్వంద్వ రాజకీయాల పట్ల మనంగా అప్రమత్తంగా ఉండాలి. అబద్ధం, ద్రోహం అనేవి కాంగ్రెస్ హాల్మార్క్. ఈ పార్టీ విషయంలో మహారాష్ట్ర ప్రజలు జాగ్రత్తగా ఉండాలి" అని ప్రధాని వ్యాఖ్యానించారు.అన్నదాతల ఆశలను, ఆకాంక్షలను ధ్వంసం చేసిన కాంగ్రెస్ పార్టీకి మరో అవకాశం ఇవ్వద్దని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. రాజకీయాలు, అవినీతి కోసమే రైతులను వాడుకుందని దుయ్యబట్టారు. "గత ఏడాది తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ లెక్కకు మిక్కిలిగా హామీలు గుప్పించింది. కానీ, అధికారంలోకి వచ్చాక వాటన్నింటినీ అటకెక్కించి.. తెలంగాణ సమాజానికి ద్రోహం చేసింది" అని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ ఏనాడూ ప్రయత్నించలేదని విమర్శించారు. "కళాకారులు కేవలం కళాకారులుగా ఉండిపోకూడదు. వారంతా వ్యాపార వేత్తలుగా ఎదగాలన్నది మా ఆలోచన" అని ప్రధాని తెలిపారు.

### మోదీ ఎక్కడున్నారు?

మోదీ మహారాష్ట్ర పర్యటనపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. "మహాత్మాగాంధీ-నాథూరాం గాడ్సేల మధ్య ప్రధాని ఎక్కడున్నారు" అని నిలదీసింది. కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్.. ప్రధానికి 3 ప్రశ్నలు సంధించారు. "రైతుల ఆత్మహత్యలు నిలువరించేందుకు బీజేపీ ఏం చేసింది? అటవీ హక్కుల చట్టం అమలులో ఆదివాసీల హక్కులను ఎందుకు పక్కన పెట్టింది? గాంధీ-గాడ్సేల మధ్య ప్రధాని ఎక్కడ ఉన్నారు?" అని ఎక్స్లో పోస్టు చేశారు. మహారాష్ట్రలోనే రోజుకు సగటున ఏడుగురు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, దీనిని మోదీ ఎందుకు ప్రస్తావించలేదని జైరాం నిలదీశారు.

# రేవంత్రెడ్డికి సుప్రీంలో ఊరట..

హైదరాబాద్ , సెప్టెంబరు 20ప్రజావినికిడి,: ఓటుకు నోటు కేసులో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డికి ఊరట లభించింది. కేసును వేరే కోర్టుకు బదిలీ చేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్రెడ్డి దాఖలు చేసిన పిటిషన్పై విచారణ చేపట్టిన న్యాయస్థానం ఆయన విజ్ఞప్తిని తోసిపుచ్చింది. జగదీశ్రెడ్డి పిటిషన్ కేవలం అపోహలపై ఆధారపడి దాఖలైందని న్యాయస్థానం అభిప్రాయపడింది. విచారణను ప్రభావితం చేశారనేందుకు ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేసింది. కాబట్టి ఈ దశలో పిటిషన్ను ఎంటర్టైన్ చేయడం కుదరదని తేల్చి చెప్పింది.ప్రతివాది రేవంత్రెడ్డి విచారణను ప్రభావితం చేస్తారనుకోవడం అపోహ మాత్రమేనని, అందుకు ఎలాంటి ఆధారాలు లేవని ధర్మాసనం పేర్కొంది. ఒకవేళ భవిష్యత్తులో కనుక అలాంటి పరిస్థితి వస్తే పిటిషనర్ తమను ఆశ్రయించవచ్చని పేర్కొంది. అలాగే, కేసు విచారణలో జోక్యం చేసుకోవద్దని రేవంత్రెడ్డిని ఆదేశించింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తి పర్యవేక్షణలో ప్రాసిక్యూట్ చేయాలన్న అభ్యర్థనను కూడా సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి హోంమంత్రిగానూ ఉన్నారని, ఈ కేసును దర్యాప్తు చేస్తున్న ఏసీబీ కూడా ఆయన పరిధిలోనే ఉంటుందన్న బీఆర్ఎస్ నేతల తరపు న్యాయవాదులు వాదించారు. సుప్రీంకోర్టు ధర్మాసనం స్పందిస్తూ హైకోర్టును మార్చినా దర్యాప్తు సంస్థ అదే ఉంటుంది కదా? అని ప్రశ్నించింది.

## లడ్డూ విషయం ప్రతి భక్తుడినీ బాధపెడుతోంది

న్యూఢిల్లీ,, సెప్టెంబరు 20ప్రజావినికిడి,:

తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డూ వివాదంపై లోక్ సభలో ప్రతిక్ష నేత, ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి కలిపారనే వార్తలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.

తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో ప్రసాదం అపవిత్రమైందన్న వార్తలు కలకలం రేపుతున్నాయని పేర్కొన్నారు. బాలాజీ మన దేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది భక్తులకు ఆరాధ్య దైవమని రాసుకొచ్చారు. లడ్డూ కల్తీ జరిగిందనే విషయం ప్రతి భక్తుడినీ బాధపెడుతోందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని చాలా క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. మన దేశంలో అధికారులు మతపరమైన ప్రదేశాల పవిత్రతను కాపాడాలని సూచించారు.


# నీట్ కౌన్సెలింగ్లో ఉపశమనం

న్యూఢిల్లీ,, సెప్టెంబరు 20ప్రజావినికిడి,:



నీట్ కౌన్సెలింగ్ స్థానికత వ్యవహారంలో తెలంగాణ విద్యార్థులకు ఊరట లభించింది.హైకోర్టును ఆశ్రయించినవారు కౌన్సెలింగ్కు హాజరయ్యేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. కౌన్సెలింగ్కు సమయం తక్కువగా ఉండడంతో ఈ ఒక్కసారికి అవకాశం కల్పించాలని నిర్ణయించినట్టు సుప్రీంకోర్టుకు ప్రభుత్వం తెలిపింది. వైద్య విద్య ప్రవేశాల కోసం తెచ్చిన జీవో 33లోని నిబంధన 3(ఎ)ను సవాల్ చేస్తూ హైదరాబాద్కు చెందిన కల్లూరి నాగ నరసింహ అభిరామ్, మరికొందరు తెలంగాణ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. తాము తెలంగాణ స్థానికులమేనని, కేవలం ఒకట్రెండేళ్లు ఇతర రాష్ట్రాల్లో చదివినంత మాత్రాన ఎంబీబీఎస్, బీడీఎస్ ప్రవేశాలకు అనర్హులుగా ప్రకటించడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై సుదీర్ఘ వాదనల తర్వాత ఈ నెల 5న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే నేతృత్వంలోని జస్టిస్ జె.శ్రీనివాసరావు ధర్మాసనం విద్యార్థులకు సానుకూలంగా తీర్పు వెలువరించింది. ఒక విద్యార్థి తెలంగాణలో నివాసం లేదా శాశ్వత నివాసి అని నిర్ధారించడానికి ప్రభుత్వం మార్గదర్శకాలేవీ రూపొందించలేదని అభిప్రాయ పడింది. తొలుత మార్గదర్శకాలు, నిబంధనలను రూపొందించాలని స్పష్టం చేసింది. ప్రభుత్వం రూపొందించే మార్గదర్శకాల మేరకు ప్రతి విద్యార్థికి స్థానిక కోటా వర్తింపజేయాలని ఆదేశించింది. స్థానికతపై హైకోర్టు తీర్పును ఈ నెల 11న రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. శుక్రవారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని జస్టిస్ పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది.మెడికల్ సీట్ల కేటాయింపునకు సంబంధించి నాలుగు రాజ్యాంగ ధర్మాసనాల తీర్పులు ఉన్నాయని తెలంగాణ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. అయినప్పటికీ మరోసారి కోర్టును ఆశ్రయించారని చెప్పారు. తొలుత నీట్ పరీక్షల్లో స్థానికతకు సంబంధించి ప్రతి విద్యార్థి స్థానికుడై ఉండాలని, 9, 10, 11 తరగతులు రాష్ట్రంలో చదివి ఉండాలని స్పష్టం చేశారు. తెలుగు ప్రాంతాలకు చెందిన విద్యార్థులు తమ పాఠశాల, కళాశాల, ఉన్నత చదువులు విదేశాల్లో పూర్తిచేసి నీట్ కు తెలంగాణలో హాజరయ్యారని వివరించారు. దీనివల్ల తెలంగాణ విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. ఏపీకి చెందిన విద్యార్థులు తెలంగాణలో నీట్ పరీక్ష రాసి అర్హత సాధిస్తున్నారని, కానీ ఏపీలో తెలంగాణ వారికి అవకాశం లేదని తెలిపారు. స్థానికతపై తెలంగాణ తీసుకువచ్చిన కొత్త జీవోను హైకోర్టు నిలిపివేసిందని వాదనలు వినిపించారు.

## దేశంలో తెల్లరేషన్ కార్డుల సంఖ్య తగ్గాలి : ఈటల రాజేందర్



హైదరాబాద్ సెప్టెంబరు 20ప్రజావినికిడి,:: దేశంలో తెల్లరేషన్ కార్డుల సంఖ్య ఆరోగ్య శ్రీ కార్డుల సంఖ్య తగ్గాలని ఎంపీ ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉచితాలు వద్దు మేం బ్రతకగలం అనే స్థాయి ప్రజల్లో రావాలని, ఆ దిశగా ఎదగాలని ఆకాంక్షించారు. శుక్రవారం నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ విద్యానగర్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈటల రాజేందర్ పాల్గొన్నారు. పీఎం విశ్వకర్మ ట్రైనింగ్ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లను ఈటల అందించారు. ఈ సందర్భంగా సభలో ఎంపీ ఈటల మాట్లాడుతూ 77 ఏళ్ల తర్వాత కూడా ఈ దేశంలో పేదరికం, ఆకలి ఉందనే ప్రధాని నరేంద్ర మోడీ పీఎం విశ్వకర్మ లాంటి పథకాలను తీసుకువచ్చారన్నారు. ఆడపిల్లలు కూడా సమాజంలో సమానంగా ఎదుగుతున్నారని, తిండికి లేకపోయినా తల్లిదండ్రులు పిల్లల్ని చదివిస్తున్నారని తెలిపారు. భారత్ యువశక్తి గల దేశం.. ఆ యువశక్తి పాన్ డబ్బాల దగ్గర ఉండకూడదని కేంద్ర ప్రభుత్వం ఉచితంగా ట్రైనింగ్ ఇప్పిస్తుందని, ప్రోత్సాహకాలు అందిస్తుందన్నారు.తన తపన కూడా యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడం, స్వయంశక్తి మీద బ్రతికేలా చేయడమని చెప్పుకొచ్చారు. పేదలకు బ్యాంకులు షరతులు లేకుండా రుణాలు ఇవ్వాలని అన్నారు. పెద్దలు బ్యాంకు రుణాలు ఎగ్గొడుతున్నారేమో కానీ, మన మహిళా సంఘాలు మాత్రం 98 శాతం రీపేమెంట్ చేస్తున్నాయని వెల్లడించారు. నైపుణ్యం, సృజనాత్మకత ఉన్న వారికి ఆర్థిక సాయం అందిస్తే అద్భుతాలు సృష్టిస్తారని తెలిపారు. ప్రాచీన వృత్తులు కాపాడుకోవాలని, దీనికోసం తాను మంత్రిగా ఉన్నప్పుడు నిత్యం ఆరాటపడ్డారని చెప్పుకొచ్చారు. వృత్తి పనులు చేసే వారు సమాజం మేలు చేసేవారన్నారు. చేతి వృత్తుల వారు జీవితాలను త్యాగం చేసి మానవ కళ్యాణానికి తోడ్పడే వాళ్ళని, వారికి ఏం ఇచ్చినా తక్కువేనని అన్నారు. చేతి వృత్తుల వారి పట్ల మన మైండ్ సెట్ మారాలని, వారి పట్ల చిన్న చూపు తగదన్నారు. ఆపదలో ఉన్నవారికి, అవసరం ఉన్నవాడికి సహాయం చేసేవారే నిజమైన మనిషి అని చెప్పారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
శనివారం 21 సెప్టెంబర్ 2024

# వికసిత్ భారత్ లక్ష్యం కోసం బీజేపీ లో సభ్యులుగా చేరండి

## యెండల లక్ష్మీనారాయణ "బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే..





ప్రజావినికిడి,(షాద్ నగర్):
ప్రజలు మోదీ ప్రభుత్వ విధానాలకు మెచ్చి బీజేపీ లో సభ్యులుగా చేరటానికి సిద్ధంగా ఉన్నారు.
బొక్క నరసింహ రెడ్డి బీజేపీ రంగారెడ్డి జిల్లా అద్యక్షులు
బీజేపీ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి గురువారం రోజు షాద్ నగర్ నియోజకవర్గానికి ముఖ్య అతిథిగా వచ్చిన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ,స్థానిక పట్టణం లోని ఎబి కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు.
ఈ యొక్క కార్యక్రమానికి విశిష్ఠ అతిథిగా బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి పాల్గొన్నారు.
బీజేపీ స్థానిక నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,అందే బాబయ్య,మదన్ మోహన్ గుప్త సభ్యత్వ నమోదు జిల్లా కన్వీనర్,కో కన్వీనర్ మనోహర్ రెడ్డి,వంశి క్రిష్ణ, యెంకనోళ్ళ వెంకటేష్,మురళీ,లక్ష్మి కాంత్ రెడ్డి, మోటే శ్రీను,రుషికేశ్,చెట్ల వెంకటేష్, మాణిక్యం వివిధ మండల అధ్యక్షులు డొడల వెంకటేష్,రఘురాం గౌడ్,బోయ కుర్మయ్య,తదితరులు పాల్గొన్నారు.యెండల లక్ష్మీనారాయణ ఈ సందర్భంగా మాట్లాడుతూ,ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వాలు కల్గిన పార్టీ బీజేపీ పార్టీ అని,గత రెండు పర్యాయాలు ప్రధానిగా శ్రీ నరేంద్రమోదీ ఈ దేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిపారని,వికసిత్ భారత్ లక్ష్యం కోసం ప్రధాని మోదీ అహర్నిశలు కష్టపడుతున్నాడని,ఈ దేశాన్ని ప్రపంచంలోనే మొదటి ఆర్థిక, అభివృద్ధి,చెందిన దేశంగా భావిభారత పౌరులు చూడాలని ఒక లక్ష్యం తో మోదీ ముందుకు వెళ్తున్నారని ఆయనకు మద్దతుగా మనం అందరం నిలవాలని,ఈ దేశం మీద ప్రేమ వున్న,ఈ మట్టి మీద ప్రేమ వున్న ప్రతి ఒక్కరూ బీజేపీ సభ్యత్వాలు తీసుకోవాలని ఈ దేశాన్ని సురక్షితంగా సుభిక్షంగా అన్ని వర్గాల అభివృద్దే ధ్యేయంగా పనిచేసే ఏకైక పార్టీ బీజేపీ నే అని అన్నారు.
మూడో సారి కూడా ప్రధాని అయ్యాక ఒక సుస్థిర ప్రభుత్వం తోనే దేశ అభివృద్ధి జరుగుతుందని ఎన్నో సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటూ ఈ దేశ ప్రజలకు ఒక సేవకుడిగా పనిచేస్తున్న నాయకుడు నరేంద్రమోదీ పేదల సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు,కాబట్టి ఆయన మార్గదర్శనం లో ఈ దేశ అభివృద్ధి లో మనం కూడా భాగస్వామ్యం కావాలంటే బీజేపీ సభ్యత్వాలు తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు
బొక్క నర్సింహారెడ్డి మాట్లాడుతూ,బీజేపీ పార్టీ ఈ సభ్యత్వ సమోదు కార్యక్రమాన్ని ఒక ఉద్యమంగా తీసుకొని ప్రతి కార్యకర్త పనిచేయాలని,ఇప్పటికే రంగారెడ్డి జిల్లాలో 60 వెళ్ళకు పైగా సభ్యత్వాలు నమోదు అయ్యాయని,ప్రతి మండలం లో 50 వెయిల కు పైగా సభ్యత్వాలు నమోదు చేయాలని అన్నారు.
బీజేపీ పార్టీలో సభ్యత్వాలు తీసుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు అని,మోదీ ప్రభుత్వ విధానాలకు నచ్చి బీజేపీ పార్టీలో సభ్యత్వాలు తీసుకోవడానికి ముందుకు వస్తున్నారని తెలంగాణా లో రంగారెడ్డి జిల్లాలోనే అత్యధిక సభ్యత్వాలు నమోదు చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు
కార్యక్రమంలో బీజేపీ నాయకులు మహేందర్ రెడ్డి,సురేష్, కృష్ణయ్య,శ్రీశైలం,రవి నాయక్,శ్రీకాంత్,శ్రీనివాస్, మరియు శక్తికేంద్రం ఇంచార్జీ లు,ఆ పై స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

**- రాష్ట్రవ్యాప్తంగా విగ్రహాలకు రక్షణ కల్పించాలి**

**- ఆర్.ఎస్.పి రాష్ట్ర కమిటీ సభ్యులు, వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్**




పర్వతగిరి, , సెప్టెంబరు 20ప్రజావినికిడి,:
మెదక్ జిల్లా శవంపేట మండలం కాంతన్ పల్లి గ్రామంలోఅంబేద్కర్ విగ్రహాన్ని కొందరు దుండగులు ధ్వంసం చేసిన ఘటనపై ఆర్.ఎస్.పి రాష్ట్ర కమిటీ సభ్యులు, వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు తెలిపిన వివరాల ప్రకారం విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇలా రాజ్యాంగ రచయిత అంబేద్కర్ విగ్రహానికి మరోమారు ఇలాంటి దుర్ఘటన పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు చుట్టూ రక్షణ కవచం ఏర్పాటు చేయాలని అన్నారు. మనువాదుల గుండెల్లో మర ఫిరంగిగా మారిన అంబేద్కర్ భావజాలం ప్రజల్లోకి వెళుతుందని అన్నారు. భారత ప్రజల నోదటి రాతను మార్చిన అంబేద్కర్ విగ్రహాలను మనువాదులు ధ్వంసం చేయడం ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటున్నారు. అంబేద్కర్ ప్రపంచ దేశాలకు ఆదర్శప్రాయంగా నిలుస్తున్న తరుణంలో, కొంతమంది అంబేద్కర్ వ్యతిరేకులు ఇలాంటి సంఘటనలకు పాల్పడడం శోచనీయంగా ఉందని అన్నారు. అంబేద్కర్ ఒక కులానికో, మతానికో సంబంధించిన వ్యక్తి కాదని, భారత ప్రజలందరూ గ్రహించవలసిన అవసరం ఉందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి, కఠినంగా శిక్షించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష, దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# కీటక జనిత వ్యాధులను నియంత్రించాలి

**- డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ**




వరంగల్ , సెప్టెంబరు 20ప్రజావినికిడి,:వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ శుక్రవారం మామునూరు పోలీస్ శిక్షణ కేంద్రంలో నమోదైన డెంగ్యూ వ్యాధిగ్రస్తురాలిని పరీక్షించి, వైద్యపరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ శిక్షణ కేంద్రంలో మున్సిపల్ సిబ్బంది సహకారంతో చేపడుతున్న ఆంటీ లార్వెల్ ఆపరేషన్, పైరిత్రం స్ప్రే పనులను పరిశీలించారు. అదేవిధంగా శిక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించి, శిక్షణార్థులకు వైద్య పరీక్షలు చేసి, వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ ప్రస్తుతం కాలానుగుణంగా, సంభవిస్తున్న వ్యాధుల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని, కాచి చల్లార్చిన నీటినే తాగాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు తద్వారా వ్యాధుల బారిన పడకుండా ఉండాలని కోరారు. దోమలు పుట్టకుండా, కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వైద్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది సహకారంతో సాయంత్రం వేళ ఫాగింగ్ కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ మోహన్ సింగ్, పిటిసి వైద్యాధికారి డాక్టర్ బి సుధీర్, ఇన్చార్జ్ ఏఎంఓ మాడిశెట్టి శ్రీనివాస్, హెచ్ఈఓ ఖాసీం, హెల్త్ సూపర్వైజర్లు కలీం, శ్రీనివాస్, సదానందం, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా కుంట్లూర్ శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం..



ప్రజావినికిడి,( పెద్దఅంబర్ పేట): మున్సిపాలిటీ కుంట్లూర్ శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం కుంట్లూరు వినాయక వీర బ్రహ్మేంద్ర స్వామి దేవాలయ ఆలయంలో ఘనంగా శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కార్యక్రమాలు లేకోజి యాదగిరి చారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉదయం నుండి విశ్వశాంతి కై హెూమాలు యజ్ఞాలు జరిపించారు అనంతరం మహా ప్రసాదం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ జోర్క గీత శ్రీరాములు,కాంగ్రెస్ నాయకులు కొండల్ గౌడ్,బిజెపి నాయకులు సాదు శ్రీనివాస్ ముదిరాజ్,లేకోజు యాదగిరి చారి,గౌరవ సలహాదారులు. రాష్ట్ర అధ్యక్షులు వేములవాడ మదన్మోహన్ చారి, పులిగిల్ల శ్రీనివాసచారి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు. బైరోజి మనిక్ చారి,నామోజీ సైదాచారి ప్రధాన కార్యదర్శి రాచకొండ చంద్రయ్య చారి కోశాధికారి,పెద్ద కొలివి బ్రహ్మచారి,రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి. బంధుమిత్రులు వివిధ కుల సంఘాలు మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# నేడు, రేపు వర్షాలు..

హైదరాబాద్, సెప్టెంబరు 20ప్రజావినికిడి,:
ఉత్తర అండమాన్ సముద్రం, దాని పరిసర ప్రాంతాల్లో ఆవర్తనం ఏర్పడే అవకాశం ఉందని, దాని ప్రభావంతో వాయవ్య, పరిసర మధ్య బంగాళాఖాతంలో ఈ నెల 23న అల్పపీడనం ఏర్పడుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.ప్రస్తుతం మరో ఆవర్తనం పశ్చిమ మధ్య, నైరుతి బంగాళాఖాతంలో సగటు సముద్ర మట్టానికి 3.1 నుంచి 5.8 కిలోమీటర్ల ఎత్తులో కేంద్రీకృతమై ఉన్నట్లు తెలిపింది.దీని ప్రభావంతో శని, ఆదివారాల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో వర్షం పడే అవకాశం ఉందని తెలిపింది. ఈ రెండ్రోజులు రాష్ట్రానికి యెల్లో అలెర్ట్ జారీ చేసింది. శనివారం జగిత్యాల, నిర్మల్, నిజామాబాద్, మంచిర్యాల, కామారెడ్డి, నారాయణపేట్, వనపర్తి, నాగర్‌కర్నూల్, నల్గొండ, ములుగు, ఖమ్మం జిల్లాల్లో ఒకట్రెండుచోట్ల భారీ వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

# తెలంగాణా ఆత్మగౌరవ ప్రతీక బాపూజీ

**బీఆర్ ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నివాళులు**



హైదరాబాద్, సెప్టెంబరు 20ప్రజావినికిడి,:
తెలంగాణ అస్తిత్వం, ఆత్మగౌరవం కోసం తన జీవితకాలం పోరాడిన తొలితరం నేత కొండా లక్ష్మణ్ బాపూజీ అని బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు.తెలంగాణ కోసం మంత్రి పదవిని త్యాగం చేసిన బాపూజీ స్ఫూర్తి తాను సాగించిన చివరిదశ రాష్ట్ర సాధన పోరాటంలో ఇమిడివున్నదన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పురస్కరించుకుని వారి కృషిని కేసీఆర్ స్మరించుకున్నారు. తెలంగాణ కోసం తాను బయలుదేరిననాడు నాటి ఉమ్మడి రాష్ట్రం లోని తెలంగాణ వ్యతిరేక ప్రభుత్వాల వత్తిడికి తలొగ్గకుండా బాపూజీ తన జలదృశ్యం నివాసాన్ని ఉద్యమ వేదికగా నిలపడం తన తెలంగాణ పోరాటప్రస్థానంలో మరిచిపోలేనిదని కేసీఆర్ అన్నారు.బాపూజీ ప్రదర్శించిన నిక్కచ్చితనం,నిరాడంబరత లక్ష్య సాధనకోసం తాను కనబరిచిన పట్టుదల తననెంతో ప్రభావితం చేశాయని కేసిఆర్ గుర్తుచేసుకున్నారు. న్యాయవాదిగా, రాజనీతిజ్ఞుడుగా స్వాతంత్రోద్యమకాలం నుంచి రాష్ట్ర సాధన చివరిదశదాకా బాపూజీ చేసిన కృషిని రేపటి తరాలకు అందించే దిశగా నాటి బిఆర్ ఎస్ ప్రభుత్వం వారి స్మారకార్థం పలు కార్యక్రమాలను చేపట్టిందని తెలిపారు . బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా కొనసాగిన బిఆర్ ఎస్ పదేండ్ల ప్రగతి పాలనలో కొండా లక్ష్మణ్ బాపూజీ అశయాలు ఇమిడివున్నాయని కేసీఆర్ తెలిపారు.

# సమ్మె విరమించిన ఆరోగ్య మిత్రలు



హైదరాబాద్, సెప్టెంబరు 20ప్రజావినికిడి,:
గత పది సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఆరోగ్య మిత్రల ప్రధాన డిమాండైనా క్యాడర్ మార్పు (డేటా ఆపరేటర్)ను అంగీకరిస్తూ వేతనాన్ని రూ.15,600 నుండి రూ. 19,500కు పెంచుతూ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక తీసుకున్న చొరవ తీసుకుని సమ్మె చేస్తున్న ఆరోగ్య మిత్రలతో శుక్రవారం ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సిఇఒ, ఆరోగ్య మిత్రల సంఘం రాష్ట్ర కమిటీ నాయకులతో మంత్రి చర్చలు జరిపారు. తమ డిమాండ్లపై మంత్రి సానుకూలంగా స్పందించి వేతనాలను పెంచుతూ మంత్రి నిర్ణయం తీసుకోవడంతో సమ్మె విరమిసతూ ఆరోగ్య మిత్రలు లేఖ విడుదల చేశారు. తమ డిమాండ్ల పట్ల ప్రభుత్వం సానుకూలంగా తీసుకున్న నిర్ణయాన్ని ఆరోగ్యం మిత్రలు స్వాగతించారు. యధావిధిగా ఆరోగ్యశ్రీ సేవల విధులలో పాల్గొంటున్నట్టుగా ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహకు ఆరోగ్య మిత్రలు కృతజ్ఞతలు తెలిపారు.ఆరోగ్య మిత్రల బకాయిలు చెల్లించటానికి, సమ్మె కాలంలో ఒడి కింద వేతనాలు చెల్లించాలని సిఇఒకు మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాలు జారీ చేశారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ అందిస్తున్న ఆరోగ్య సేవలను బలోపేతం చేయడానికి ఆరోగ్య మిత్రలు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్‌లో పనిచేస్తున్న ఆరోగ్య మిత్రల యూనియన్ నాయకులు చేసిన విజ్ఞప్తిలపై మంత్రి సానుకూలంగా స్పందించి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామన్నారు. గత ప్రభుత్వాలు ఆరోగ్య మిత్రుల సేవలను నిర్లక్ష్యం చేశాయని ఈ సందర్భంగా ఆరోగ్య మిత్రలు ఆవేదన వ్యక్తం చేశారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ సేవలను యధావిధిగా ఆరోగ్యశ్రీ సేవల విధులలో పాల్గొంటున్నట్టుగా ఆరోగ్య మిత్ర యూనియన్ నాయకులు ప్రకటించారు. ఈ చర్చలలో ఆరోగ్య మిత్రుల రాష్ట్ర అధ్యక్షులు గిరి యాదయ్య, ప్రధాన కార్యదర్శి ఎం. కుమార్, ఉపాధ్యక్షులు విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# 25న కేబినెట్ విస్తరణ?

హైదరాబాద్, సెప్టెంబరు 20(ప్రజావినికిడి,: ఎప్పుడెప్పుడాని ఎనిమిది నెలలుగా ఊరిస్తున్న మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఎట్టకేలకు ఖ రారు అయినట్టేనని అధికారపార్టీ వర్గాల సమాచారం. ఈనెల 25న మంత్రివర్గ విస్తరణ ఉండబోతుందని ఈ వర్గాలు కచ్చితంగా చెబుతున్నాయి. మంత్రివర్గంలో ఎవరెవరికి అవకాశం కల్పించాలన్న దానిపై సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే పార్టీ పె ద్దలతో చర్చించినప్పటికీ పీసీసీ అధ్యక్షుని ఎంపికతో ఈ అంశం ముడిపడి ఉండటంతో అధిష్టా నం పెండింగ్‌లో పెడుతూ వచ్చింది. పీసీసీ అధ్యక్షునిగా మహేశ్‌కుమార్‌గౌడ్‌ను నియమించడం, ఆయన బాధ్యతలు కూడా చేపట్టడంతో ఇక మం త్రివర్గ విస్తరణపై అధిష్ఠానం దృష్టి సారించినట్టు సమాచారం. ఈ అంశంపై మరోసారి చర్చించడానికి సీఎం రేవంత్‌రెడ్డి శనివారం సాయంత్రం ఢిల్లీ కి వెళ్తున్నట్టు సమాచారం. అక్కడ తన ప్రతిపాదనలకు గ్రీన్ సిగ్నల్ లభించగానే ఈ నెల 25న మంత్రివర్గ విస్తరణకు అవకాశం ఉందని ఈ వర్గా లు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ప్రస్తుతం మంత్రివర్గంలో ఆరు ఖాళీలు ఉన్నాయి.

ఇందులో మంత్రి ప్రాతినిధ్యం లభించని ఆదిలాబాద్, నిజామాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల నుంచి అవకాశం కల్పించి మిగతా రెండు మంత్రి పదవులను రిజర్వులో పెట్టే అవకాశం లేకపోలేద ని పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. దీంతో ప్రాతినిధ్యం లభించని



జిల్లాలకు తొలి ప్రాధాన్యత ఇచ్చే అవకాశం ఉండటంతో ఆ జిల్లాల నుంచి ఆశావహుల మధ్య గట్టి పోటి నెలకొన్నది. ప్రాతినిధ్యం లేకపోవడం ఒక్కటే కాకుండా సామాజిక సమీకరణలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని పార్టీ పెద్దల ఆలోచనగా చెబుతున్నారు. గ్రేటర్ హైదరాబాద్ నుంచి కంటోన్మెంట్ మినహా పార్టీ నుంచి గెలుపొందిన ఎమ్మెల్యేలు ఎవరు లేని విషయం తెలిసిందే. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండటంతో మరి అవకాశం ఎవరికి కల్పిస్తారన్నది మిలియన్ డాలర్ ప్రశ్నగా మారింది. పైగా మైనార్టీలకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేకపోవడంతో ఈ లోటును ఏ విధంగా భర్తీ చేస్తారు? సీఎం రేవంత్‌రెడ్డి మదిలో ఎవరున్నారు? అనే దానిపై పలు ఉహగానాలు వినిపిస్తున్నాయి.

ఇక మిగతా మూడు జిల్లాలపై పూర్తిగా క్లారిటీ ఉందని ఈ వర్గాలు అంచనా వేస్తున్నాయి. నిజామాబాద్ జిల్లా నుంచి సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి పి సుదర్శన్‌రెడ్డికి, ఆదిలాబాద్ నుంచి ప్రేమ్‌సాగర్‌రావుకు అవకాశం కల్పించడంతో పాటు ఇప్పటికే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి మంత్రి పదవి ఇవ్వనున్నట్టు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడంతో ఈ ముగ్గురికి బెర్తులు దాదాపు ఖరారు అయినట్టేనని చెబుతున్నారు. ఈ జిల్లా నుంచి సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కోటా కింద మూడో వ్యక్తి వాకిటి శ్రీహరికి మంత్రిపదవి ఖాయం అయినట్టు ఈ వర్గాల సమాచారం. రాబోయే స్థానిక ఎన్నికలలో బీసీల ఓట్లు గంపగుత్తగా దక్కించకోవడానికి పీసీసీ పదవితో పాటు మంత్రివర్గంలో మరొకరికి అవకాశం కల్పించే కోణంలో కూడా వాకిటి శ్రీహరికి మంత్రిపదవి ఖాయమని ఈ వర్గాలు అంచనా వేస్తున్నాయి

# 'సనాతన ధర్మ రక్షణ బోర్డు' ఏర్పాటు చేయాలి



అమరావతిసెప్టెంబరు 20(ప్రజావినికిడి,: తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం వివాదంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఓ సంస్థ ఫిర్యాదు చేస్తూ పెట్టిన పోస్టుకు ఆయన రిప్లై ఇవ్వడం జరిగింది.ఈ అంశంపై తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్న పవన్.. వైసీపీ హయాంలో పనిచేసిన టీటీడీ బోర్డు ఎన్నో ప్రశ్నలకు సమాధానం చెప్పాలని అన్నారు. తిరుమల లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు కలపడం బాధాకరమని అన్నారు. ఇది అందరి మనోభావాలనూ దెబ్బతీసిందన్నారు. బాధ్యులపై సాధ్యమైనంత కఠిన చర్యలు తీసుకోవడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని పవన్ తెలిపారు.అలాగే దేశంలోని దేవాలయాలకు సంబంధించిన అన్ని సమస్యలను పరిశీలించేలా జాతీయ స్థాయిలో 'సనాతన ధర్మ రక్షణ బోర్డు'ని ఏర్పాటు చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. జాతీయ స్థాయిలో విధాన నిర్ణేతలు, మత పెద్దలు, న్యాయవ్యవస్థ, పౌరులు, మీడియా, వారి సంబంధిత డొమైన్‌లందరిచే ఈ విషయంపై చర్చ జరగాలి. సనాతన ధర్మాన్ని ఏ రూపంలోనైనా అపవిత్రం చేయకుండా ఉండేలా అందరూ కలిసిరావాలి అని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.

## జానీ మాస్టర్ కు 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్



హైదరాబాద్, సెప్టెంబరు 20(ప్రజావినికిడి,: అత్యాచారం కేసులో అరెస్టయిన టాలీవుడ్ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ ను హైదరాబాద్ పోలీసులు నేడు ఉప్పర్ పల్లి కోర్టులో హాజరుపరిచారు. న్యాయస్థానం జానీ మాస్టర్ కు 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. అక్టోబరు 3 వరకు రిమాండ్ విధిస్తున్నట్టు న్యాయమూర్తి పేర్కొన్నారు. అనంతరం, పోలీసులు జానీ మాస్టర్ ను చంచల్ గూడ జైలుకు తరలించారు. ఈ సందర్భంగా జానీ మాస్టర్ తరఫు న్యాయవాది మీడియాతో మాట్లాడారు. జిల్లా కోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేస్తామని చెప్పారు. జానీ మాస్టర్ తనపై కొన్నాళ్లుగా అత్యాచారానికి పాల్పడుతున్నాడంటూ ఓ అసిస్టెంట్ కొరియోగ్రాఫర్ పోలీసులకు ఫిర్యాదు చేయడం తెలిసిందే. పోక్సో కేసు నేపథ్యంలో, జానీ మాస్టర్ ను గోవాలో అరెస్ట్ చేసి హైదరాబాద్ తీసుకువచ్చారు.

## విదేశీ పర్యటనల్లో రాహుల్ గాంధీ పచ్చి అబద్దాలు:కిషన్ రెడ్డి



హైదరాబాద్ సెప్టెంబరు 20(ప్రజావినికిడి,: పార్లమెంటులో రాహుల్ గాంధీ పనితీరు ఇలా ఉందని, పైగా విదేశీ పర్యటనల్లో పచ్చి అబద్దాలు చెబుతున్నారని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి అన్నారు. ఇటీవల విదేశీ పర్యటల్లో భాగంగా రాహుల్ గాంధీ బీజేపీ పట్ల చేసిన వ్యాఖ్యలపై ట్విట్టర్ వేదికగా స్పందించిన ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీగా పార్లమెంటులో రాహుల్ గాంధీ హాజరు శాతానికి సంబంధించిన వివరాలను పోస్ట్ చేశారు. ఇందులో రాహుల్ గాంధీ 15వ లోక్ సభలో 43 శాతం హాజరుతో 2 చర్చల్లో పాల్గొని ఎటువంటి ప్రశ్నలు అడగలేదని, అలాగే 16వ లోక్ సభలో 52 శాతం హాజరై 14 చర్చల్లో పాల్గొని కూడా సున్నా ప్రశ్నలు అడిగారని తెలిపారు.ఇక 17వ లోక్ సభలో 51 శాతం హాజరుతో 99 ప్రశ్నలు అడిగారని పేర్కొన్నారు. దీనిపై ఆయన పార్లమెంటులో మోడీ ప్రభుత్వం తనని, తన పార్టీని మాట్లాడనివ్వడం లేదని విదేశీ పర్యటనల్లో రాహుల్ గాంధీ పచ్చి అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు. లోక్ సభ గత 3 సమావేశాలను గమనిస్తే రాహుల్ గాంధీ ఎన్నిసార్లు హాజరయ్యారు, ఎన్నిసార్లు ప్రజాసమస్యల మీద స్పందించారో అర్థం అవుతుందని ఎద్దేవా చేశారు. ఇక ఇతర ఎంపీల పనితీరు, హాజరు సగటుతో పోలిస్తే రాహుల్ గాంధీ రికార్డ్ చాలా పేలవంగా ఉందని కిషన్ రెడ్డి ఆరోపించారు.

# నెయ్యి కల్తీ వాస్తవం

## తేల్చి చెప్పిన టిటిడి ఈ వో



తిరుమల సెప్టెంబరు 20(ప్రజావినికిడి,: : తిరుమల లడ్డూ తయారిలో కల్తీ జరిగిన మాట వాస్తవమేనని టీటీడీ ఈవో శ్యామలారావు స్పష్టం చేశారు. ల్యాబ్ నుంచి వచ్చిన నివేధికల ఆధారంగా కల్తీ జరిగినట్టు గుర్తించి సరఫరాదారు నుంచి నెయ్యి కొనుగోలును ఆపివేశామని పేర్కొన్నారు. తిరుమలలోని టీటీడీ భవన్‌లో నేడు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో లడ్డూ కల్తీపై వివరాలను వెల్లడించారు.

తిరుమల ఆలయాన్ని భక్తులు ఎంతో పవిత్రంగా భావిస్తారని, అటువంటి చోట కల్తీ జరగడం దారుణమన్నారు. ఏపీలో అధికార మార్పిడి జరిగిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో ఈవోగా బాధ్యతలు చేపట్టానని పేర్కొన్నారు. లడ్డూ నాణ్యత, ప్రమాణాలు తగ్గాయని భక్తుల నుంచి ఫిర్యాదులు వస్తున్న విషయాన్ని ముఖ్యమంత్రి తన దృష్టికి తీసుకొచ్చారని వెల్లడించారు.గత జులై నెలలో లడ్డూలో ఉపయోగించే నెయ్యిని సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్లతో సమావేశమై శుద్ధమైన నెయ్యి ని సరఫరా చేయాలని సూచించామని పేర్కొన్నారు. రూ. 320కు- రూ. 411 కే కిలో నెయ్యిరాదని అందరు చెబుతున్నందునే అనుమానం వచ్చి జాతీయస్థాయిలో గుర్తింపు ఉన్న ప్రభుత్వ ఎన్‌డీడీబీ (నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డు) ల్యాబ్‌కు జులై 6న రెండు, జులై 12 న మరో రెండు ట్యాంకర్ల శాంపుల్లను పంపామని తెలిపారు. వారి నుంచి వచ్చిన నివేదికల ఆధారంగా ఏఆర్ ఫుడ్స్ కంపెనీ నుంచి వస్తున్న నెయ్యిలో ప్రమాణాలు లేవని, జంతువుల కొవ్వును వాడుతున్నారని నివేదిక ఇచ్చిందని ఆయన వెల్లడించారు. దీంతో వెంటనే నెయ్యి సరఫరా సంస్థకు నోటీస్ లిచ్చి ఆ సంస్థ నుంచి నెయ్యి కొనుగోళ్లను నిలిపివేశామన్నారు..

టీటీడీ కి సొంత ల్యాబ్ లేకపోవడంతో సరఫరాదారుల నుంచి వచ్చిన నెయ్యిని పరీక్షించలేకపోయారని ఈవో అన్నారు. దీంతో సరఫరాదారులకు కల్తీ నెయ్యి సరఫరా వరంగా మారిందన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవడంతో ప్రస్తుతం నాణ్యమైన లడ్డూ భక్తులకు అందుతుందని తెలిపారు.

**లడ్డూల అపవిత్రం వ్యవహారం.. దేశవ్యాప్త నిరసనలు**

తిరుమల శ్రీవారి లడ్డూల్లో జంతుకొవ్వు, చేపనూనె వాడకం జరిగిందనే వివాదం దేశవ్యాప్తంగా నిరసనలకు దారితీసింది. జగన్ సారథ్యపు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే ఈ వ్యవహారం జరిగిందని సిఎం చంద్రబాబు నాయుడు ల్యాబ్ టెస్టుల నిర్ధారణలతో వెల్లడించారు. దీనితో దేశంలో పలు చోట్ల నిరసనలు చెలరేగాయి. ఈ విషయంపై త్వరలోనే సిబిఐ దర్యాప్తునకు కేంద్రం ఆదేశిస్తుందని వార్తలు వెలువడుతున్నాయి. మాజీ సిఎం వైఎస్ జగన్‌కు వ్యతిరేకంగా భోపాల్‌లో హిందూ మత సంస్థలు నిరసన ప్రదర్శనలకు దిగాయి.ల

జగన్ దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. పలువురు కేంద్ర మంత్రులు ఈ విషయంపై తీవ్రంగా స్పందించారు. కేంద్ర మంత్రి గిరిరాజ్ మాట్లాడుతూ ఈ విషయంలో దొంగలు ఎవరైనా వదిలేది లేదన్నారు. వారిని ఉరితీయాల్సిందే అన్నారు. కోట్లాది మంది భక్తుల విశ్వాసాలను దెబ్బతీసే వారు జైలు పాలు కావల్సిందే అన్నారు. కాగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పందిస్తూ ఈ విషయంపై సిబిఐ దర్యాప్తు అత్యవసరం అన్నారు. విజయవాడలో ఆమె ఈ విషయంలో చంద్రబాబు నాయుడు పాత్రను కూడా పూర్తిగా తప్పుపట్టారు.

## కాంగ్రెస్ నేతల్లారా. కాళేశ్వరం ప్రాజెక్టు కొట్టుకుపోతే.?



సిద్ధిపేట సెప్టెంబరు 20(ప్రజావినికిడి,: కాళేశ్వరం ప్రాజెక్టు కొట్టుకుపోయిందనీ, మునిగిపోయిందనీ, లక్ష కోట్ల రూపాయలు వృథా అయ్యాయనీ నిండుగా ఉన్న గోదావరి జలాలు కాంగ్రెస్ పార్టీ నేతలు చెబుతున్న మాటలన్నీ అబద్దాలేనని, కాళేశ్వరం ప్రాజెక్టు కొట్టుకుపోతే మల్లన్నసాగర్‌కు 21టిఎంసిల నీళ్లు ఎలా వొచ్చాయనీ మాజీమంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ప్రశ్నించారు.శు క్రవారం మాజీమంత్రి తన్నీరు హరీష్‌రావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతల బృందం సిద్ధిపేట జిల్లాలోని మల్లన్నసాగర్ ప్రాజెక్టు వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఎల్లంపల్లి నుంచి లక్ష్మీబారేజ్, అన్నపూర్ణ రంగనాయకసాగర్, మల్లన్నసాగర్ నుండి కొండపోచమ్మ ప్రాజెక్టు వరకు గోదావరి జలాలు ప్రవహిస్తున్నాయంటే అది కాలేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగం కాదా? అని కాంగ్రెస్ నేతలను అడిగారు. మల్లన్నసాగర్ నిండు కుండలా ఉందంటే కాళేశ్వరం లో అంతర్భాగం కాదా? అని ప్రశ్నించారు. మల్లన్నసాగర్ ప్రాజెక్టు కింద పండే పంట మీద కేసీఆర్ పేరు, ప్రతి రైతు గుండెల్లో కేసీఆర్ పేరు నిలబడి ఉంటుందన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు కొట్టుకపోయిందని కాంగ్రెస్ నేతలు మూర?పు మాటలు మానుకోవాలని హితవు పలికారు. గోదావరి జలాలు వొస్తున్నాయంటే కాళేశ్వరం లో అంతర్భాగం కాదా? కేసీఆర్ కట్టించిన అన్నపూర్ణ, రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ కాళేశ్వరం లో అంతర్భాగం కాదా? అని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ నేతలు కొందరు ఇప్పటికీ దుష్ప్రచారం చేస్తున్నారనీ, కాంగ్రెస్ పార్టీది అంతా డైవర్షన్ పాలిటిక్స్ అని మండిపడ్డారు. కాంగ్రెస్‌ది డైవర్షన్ పాలిటిక్స్ అయితే, బిఆర్ఎస్ పార్టీది రైతులకు నీళ్లు ఇవ్వాలనే తపన, వాటర్ డైవర్షన్ అన్నారు. అటెన్షన్ చేసే డైవర్షన్ పాలిటిక్స్ కాంగ్రెస్ చేస్తుందన్నారు. కాళేశ్వరం కొట్టుకుపోయిందని మాట్లాడే కాంగ్రెస్ మూరు?లకు 21టిఎంసిలో నిండు కుండలా సముద్రంలా ఉన్న మల్లన్నసాగర్ ప్రాజెక్టు సజీవ సాక్ష్యమన్నారు.

# నిర్లక్ష్యమే నిలువునా కూల్చింది!

## కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పిసి ఘోష్ కమీషన్ విచారణ

హైదరాబాద్ సెప్టెంబరు 20(ప్రజావినికిడి,: గోదావరి నదిపై నిర్మించిన కాళేశ్వరం ఎత్తిపోతల సాగునీటి పథకం నిర్మాణం లో అధికారుల నిర్లక్షమే మేడిగడ్డ బ్యారేజీని నిలువునా కూల్చివేసింది. భారీగా నీటిని నిల్వ చేయడం వల్లనే మేడిగడ్డ బ్యారేజీ నిలువునా కూలిపోయింది. అధి కారుల భాధ్యతారాహిత్యం ఏ స్థాయిలో ఉందంటే.. ఏకంగా ఈ ప్రాజెక్టుపై ప్ర భుత్వం నియమించిన న్యాయవిచారణ కమిషన్‌ను కూడా గురిచేసేంత గా ఉన్నట్టు మరోసారి వెల్లడైంది. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పిసి ఘోష్ కమీషన్ శుక్రవారం విచారణ కొనసాగించింది. బాధ్యతగల ఒక అధికారిని కమీషన్ అడిగిన ప్రశ్నలకు తెలీదు..గుర్తు లేదు.. మర్చిపోయా అన్న సమాధానాలు కమీషన్‌ను షాక్‌కు గురిచేశాయి.కమీషన్ ఎదుట తెలంగాణ ఇంజనీరింగ్ లేబోరేటరి అధికారులు , ఇంజనీర్లు విచారణకు హాజరయ్యారు. గతంతో దాఖలు చేసిన అఫిడవిట్ల ఆధారంగా వారిని కమీషన్ చైర్మన్ క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు.మూడు బ్యారేజీల నిర్మాణానికి ముందు మోడల్ స్టడీస్ జరగలేదా అని కమీషన్ రీసెర్చ్ ల్యాబ్ ఇంజనీర్లను ప్రశ్నించింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ ,అన్నారం, సుందిళ్ల బ్యారేజీల రిసెర్చ్ పనులు ఒకవైపున కొనసాగుతుండగానే మరో వైపు నిర్మాణం కూడా జరిగిందని రీసెర్చ్ ల్యాబ్ ఇంజనీర్లు వెల్లడించారు.నిర్మాణానికి ముందు , మధ్యలో , తర్వాత కూడా మోడల్స్ నిరవ్హించినట్టు రీసెర్చ్ ఇంజనీర్లు తెలిపారు. మోడల్ స్టడీస్ పూర్తికాకముందే నిర్మాణం



చేపట్టారని , నీటిని భారీగా నిల్వ చేయడం వల్లేనే మేడిగడ్డతోపాటు ఇతర బ్యారేజీల్లో సమస్యలు ఉత్పన్నమైనట్టు తెలిపారు. మోడల్ స్టడీస్ తర్వాత బ ఫెలో బ్లాక్‌లో మార్పులు , సవరణలు చేయాలని ప్రభుత్వానికి నివేదిక ఇచ్చినట్టు తెలిపారు. బ్యారేజిల్లో సమస్యలు ,మోడల్ స్టడీస్‌కు సంబంధం లేదని వివరించారు. నిబంధనల ప్రకారమే టిఎష్ ఈఆర్ఎల్ పనిచేసిందని కమీషన్‌కు వెల్లడించారు. లోకేషన్ , సిడిఒ అథారిటీ నివేదికల ఆధారంగా రిసెర్చ్ చేసినట్టు తెలిపారు. మేడిగడ్డ , అన్నారం , సుందిళ్ల బ్యారేజీల్లో 2016నుంచి 2023వరకూ రీసెర్చ్ బృందం అధ్వర్యంలో మోడల్ స్టడీస్ జరిగినట్టు వెల్లడించారు.

న్యాయ విచారణలో భాంగంగా కమీషన్ చైర్మన్ జస్టిస్ పిసి ఘోస్ అడిగిన ప్రశ్నలకు రీసెర్చ్ చీఫ్ ఇంజనీర్ శ్రీదేవి ఇచ్చిన సమాధానాలు నివ్వెరపోయేలా చేశాయి. ఏ ప్రశ్న అడిగినా సరే.. ఆమె నుంచి తెలియదు..గుర్తు లేదు ..మర్చిపోయా అంటూ సమాధానాలు వచ్చాయి. శ్రీదేవి తెలివితేటల పట్ల విచారణ హాల్‌లో ఉన్నవారంతా షాక్‌కు గురికావాల్సివచ్చింది.2017నుంచి 2020వరకూ కాళేశ్వరం ప్రాజెక్టుకు చెందిన మూడు ప్రధాన బ్యారేజీల నిర్మాణం సమయంలో శ్రీదేవి పనిచేశారు. మోడల్ స్టడీస్ ఎప్పుడు చేశారు?, వరదలు ఎప్పుడు వచ్చాయి?, అనే ప్రశ్నలకు తెలంగాణ రాష్ట్రంలో మొదటి మహిళా చీఫ్ ఇంజనీర్ శ్రీదేవి నుంచి తనకు గుర్తు లేదంటూ దాటవేత సమాధానాలు వచ్చాయి. కమీషన్ అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చే విధానం ఇది కాదని జస్టిస్ పిసి ఘోస్ సూచించారు.పనిచేసిన సమయంలో ఏమి గుర్తు ఉన్నాయో వాటినే తెలపాలని , గుర్తు ఉన్నంతవరకూ చెప్పాలని చీఫ్ ఇంజనీర్ శ్రీదేవికి సూచించారు.మోడల్ స్టడీస్ పూర్తికాకముందే నిర్మాణాలు ప్రారంభమైనట్టు కమీషన్ ఎదుట రీసెర్చ్ ఇంజనీర్లు అంగీకరించారు. మేడిగడ్డతోపాటు ఇతర బ్యారేజీలకు నష్టం జరగడానికి కారణం నీటిని అధికంగా నిల్వ చేయడం వల్లనే అని కమీషన్‌కు తెలిపారు. గోదావరి నదిలో వరద ప్రవాహం ఎక్కువగా వచ్చినప్పుడు గేట్లను ఎత్తకుండా క్షేత్ర స్థాయి అధికారులు నిర్లక్షం వహించినట్టు కమషన్ ముందు రీసెర్చ్ ఇంజనీర్లు వెల్లడించారు. మేడిగడ్డ , అన్నారం , సుందిళ్ల బ్యారేజిలలో నీటిని నిలువ చేయాలని ఎవరు ఆదేశాలు ఇచ్చారో తెలపాలని కమీషన్ ప్రశ్నించింది. ఒక వైపు రీసెర్చ్ జరుగుతండగానే ,మరో వైపున నిర్మాణాలు కొనసాగాయని ఇంజనీర్లు విచారణలో తేల్చిచెప్పారు.శు క్రవారం నాటి విచారణకు మనోజ్ కుమార్ , దుర్గాప్రసాద్, ప్రమీల , శ్రీదేవి తదితర అధికారులు హాజరయ్యారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక




# సంపాదకీయం

## ప్రపంచ యుద్ధాన్ని ఐరాస ఆపగలదా?

అంతర్జాతీయ శాంతి దినోత్సవం ఐక్య రాజ్య సమితి దేశాలన్నీ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 21 తేదీన జరుపుకుంటాయి. అంతర్జాతీయంగా కాల్పుల విరమణ, అహింస, శాంతి, సోదరభావాల సాధన కోసం ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నది.1981లో సెప్టెంబర్ 21న ఐక్యరాజ్య సమితి సాధారణ సమావేశం ప్రారంభ సందర్భంగా కోస్టారికా సమర్పించిన తీర్మానం ప్రకారం ప్రతి ఏటా సెప్టెంబర్ 21ని ప్రపంచ శాంతి దినంగా జరుపుకోవాలని ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం ప్రకటించింది. తొలి ప్రపంచశాంతి దినాన్ని 1982 సెప్టెంబర్ లో నిర్వహించారు . 2002 లో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సెప్టెంబర్ 21 వ తేదీని అంతర్జాతీయ శాంతి దినోత్సవ నిర్వహణకు శాశ్వత తేదీగా ప్రకటించడం జరిగింది. ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ చట్టం, భద్రత, ఆర్థిక అభివృద్ధి, సామాజిక అభివృద్ధి , మానవ హక్కులపై సమష్టి కృషి చేసేందుకు ప్రపంచ దేశాలు ఏర్పాటు చేసుకున్న ఒక అంతర్జాతీయ సంస్థ. 20వ శతాబ్దం మానవాళిని అతలాకుతలం చేసింది. 1930 నాటి మహామాంద్యం వల్ల ఐరోపాలో నియంతలు అధికార పీఠాలు అధిరోహించారు. ఆపై సంభవించిన రెండో ప్రపంచ యుద్ధం, మానవాళి చరిత్రనే రక్తాక్షరాలతో లిఖించింది. అలాంటి పరిస్థితుల్లో ప్రపంచం ఎదుర్కొం టున్న సమస్యల పరిష్కారానికి ఒక బహుముఖీన అంతర్జాతీయ సంస్థ అవసరమని ప్రపంచ నాయకులు భావించారు. ఆ భావనకు ఒక రూపం కల్పించారు. తరవాత అదే ఐక్యరాజ్య సమితిగా ఆవిర్భ వించింది. నానాజాతి సమితి (లీగ్ ఆఫ్ నేషన్స్) రెండవ ప్రపంచ యుద్ధాన్ని నివారించుటలో విఫల మగుటచే దానికి ప్రత్యామ్నాయంగా 1945లో ఐక్యరాజ్య సమితి స్థాపించ బడింది. ప్రతి సభ్య దేశమూ ఐ.రా.స. సాధారణ సభలో సభ్యత్వం కలిగి ఉంటుంది. ఐ.రా.స. చార్టర్ 2వ ఛాప్టర్ 4వ ఆర్టికల్ ప్రకారం ఏదైనా దేశానికి ఐ.రా.స. సభ్యత్వం రావాలంటే ఐ.రా.స. భద్రతా సభ ఆమోదంపై, ఐ.రా.స. సాధారణ సభ తీర్మానం జరగాలి. నియమాల ప్రకారం సంపూర్ణ స్వాధిపత్యం ఉన్న దేశాలు మాత్రమే సభ్యత్వానికి అర్హత కలిగి ఉంటాయి. కాని ఐ.రా.స. ఏర్పాటు సమయంలో చేరిన నాలుగు ఆరంభ సభ్య దేశాలకు (బెలారస్, భారత దేశం, ఫిలిప్పీన్స్, ఉక్రెయిన్) అప్పటికి సంపూర్ణ స్వాతంత్ర్యం లేదు. అంతే కాకుండా భద్రతా సభ ఆమోదం ఉండాలన్న నిబంధన కారణంగా మాంటివిడియో కన్వెన్షన్ ప్రకారం స్వాధిపత్యం కలిగిన కొన్న దేశాలు కూడా, మరి కొన్ని ఐ.రా.స. సభ్య దేశాలు వ్యతిరేకించిన కారణంగా ఐ.రా.స. సభ్యత్వం కలిగి లేవు. 1945లో ఐ.రా.స. ఏర్పడినప్పుడు 51మంది సభ్య దేశాలున్నాయి. వాటిలో 49 దేశాలు ఇప్పటికీ సభ్యులుగా ఉన్నాయి. లేదా వారి సభ్యత్వం వేరే దేశాలకు సంక్రమిం చింది. ఉదాహరణకు సోవియట్ యూనియన్ సభ్యత్వం రష్యాకు సంక్రమించింది. ప్రస్తుతము 193 దేశాలు ఐక్యరాజ్య సమితిలో సభ్య దేశాలుగా ఉన్నాయి. ఐక్యరాజ్య సమితిలో ప్రధానంగా 6 అంగాలు ఉన్నాయి. సర్వప్రతినిధి సభలో ఐక్యరాజ్య సమితిలో ప్రవేశించిన అన్ని దేశాలకు సభ్యత్వం ఉండగా, భద్రతా మండలిలో 15 దేశాలకు మాత్రమే సభ్యత్వం ఉంటుంది. అందులో 10 దేశాలు రెండేళ్ళ కోసారి ఎన్నిక ద్వారా సభ్యత్వం పొందగా, మరో 5 దేశాలు శాశ్వత సభ్య దేశాలు. అవి: అమెరికా, రష్యా, బ్రిటన్, చైనా, ఫ్రాన్స్. ప్రధాన కార్యాలయం న్యూయార్క్ నగరంలో ఉంది. దీని ప్రస్తుత ప్రధాన కార్యదర్శి ఆంటానియో గుట్టెర్స్. ఐక్యరాజ్య సమితి స్థాపించబడిన అక్టోబరు 24వ తేదీని ప్రతి సంవత్సరం ఐక్యరాజ్య సమితి దినోత్సవంగా పాటిస్తారు. రెండవ ప్రపంచ యుద్ధం జరుగు తున్న సమయంలోనే 1941 ఆగస్టులో అమెరికా అధ్యక్షుడు థియోడార్ రూజ్‌వెల్ట్ , బ్రిటిష్ ప్రధాని విన్‌స్టన్ చర్చిల్ అట్లాంటిక్ సముద్రంలో ఒక ఓడలో సమావే శమై కుదుర్చుకొన్న ఒప్పందాన్ని అట్లాంటిక్ ఛార్టర్ అంటారు. ప్రాదేశిక సమగ్రత కాపాడడం, యుద్ధభయాన్ని తొలగించడం, శాంతిని నెలకొల్పడం, నిరాయుధీ కరణ వంటి ఎనిమిది అంశాలు ఈ ఒప్పందంలో ఉన్నాయి. ఈ ఒప్పందమే తరువాత ఐక్య రాజ్య సమితి సిద్ధాంతాలకు మౌలిక సూత్రాలుగా గుర్తింపు పొందినది.తరువాత 1944లో వాషింగ్టన్ లోని డంబార్టన్ ఓక్స్ వద్ద జరిగిన సమావేశంలో అమెరికా, బ్రిటన్, రష్యా ప్రతినిధులు ఐ.రా.స. ప్రకటన పత్రం ముసాయిదాను తయారు చేశారు. 1945 ఫిబ్రవరిలో యాల్టా సమావేశంలో అమెరికా, బ్రిటన్, రష్యా నేతలు ప్రపంచ శాంతి పరిరక్షణ కోసం ఒక అంతర్జాతీయ సంస్థను స్థాపించాలని తీర్మానం చేశారు. శాన్ ఫ్రాన్సిస్కో నగరంలో 1945 ఏప్రిల్ 25నుండి జూన్ 26 వరకు జరిగిన అంతర్జాతీయ సమా వేశంలో 51 దేశాల ప్రతినిధులు పాల్గొని ఐక్య రాజ్య సమితి ఛార్టర్‌పై సంతకాలు చేశారు. 1945 అక్టోబరు 24న న్యూయార్క్ నగరంలో ఐక్య రాజ్య సమితి లాంఛనంగా ప్రారంభమైంది. యుద్ధాలు జరగకుండా చూడటం, అంతర్జాతీయ తగాదాలను శాంతి యుతంగా పరిష్కరించడం, దేశాల మధ్య స్నేహ సంబంధాలను పెంపొందించడం, అంతర్జాతీయ బాధ్యతలను అన్ని దేశాలు గౌరవించే టట్లు చేయడం, సాంఘిక అభివృద్ధి సాధించి, మానవ జీవితాలను సుఖమయం చేయడం తదితరాలు సమితి ఆశయాలు. అప్పటి అమెరికా అధ్యక్షుడు ఫ్రాంక్లిన్ రూజ్‌వెల్ట్ 'యునైటెడ్ నేషన్స్' అనే పదాన్ని తొలిసారి ప్రవేశ పెట్టాడు. ఐరాస పతాకాన్ని 1947 అక్టోబరు 20న ఆమోదించారు. ఈ పతాకం లేత నీలం, తెలుపు రంగుల్లో ఉంటుంది. పతాకం మధ్యలో ఐరాస చిహ్న మైన ప్రపంచ పటం రెండు ఆలివ్ కొమ్మల మధ్య ఉంటుంది. ఆలివ్ కొమ్మలు శాంతికి చిహ్నం. ఐరాసకు ఆరు అధికారిక భాషలున్నాయి అవి చైనీస్, ఇంగ్లిష్, ఫ్రెంచ్, రష్యన్, స్పానిష్, అరబిక్.ఐక్యరాజ్య సమితికి 6 ప్రధానాంగాలు ఉన్నాయి...సర్వ ప్రతినిధి సభ, సచివాలయం, ధర్మకర్తృత్వ మండలి, ఆర్థిక, సాంఘిక మండలి, అంతర్జాతీయ న్యాయస్థానం (అంతర్జాతీయ న్యాయస్థానంలో న్యాయమూర్తి పదవిని నలుగురు భారతీయులు చేపట్టారు.1.బెనగళ్ నరసింగరావు, 2. కె.నాగేంద్రసింగ్, . రఘునందన్ స్వరూప్ పాఠక్, 4. దల్వీర్ భండారీ (ప్రస్తుతం కొనసాగుతున్నారు.) ఐక్యరాజ్య సమితి స్థాపించిన నాటి నుండి నేటి వరకు 79 సంవత్సరాల కాలంలో ప్రపంచ శాంతికి దోహదం చేసే ఎన్నో కార్యకలాపాలను నిర్వహించింది. ఐతే ప్రపంచాన్ని వణికిస్తున్న తీవ్రవాదాన్ని నివారించడంలో సమితి విఫలం అయ్యింది. ఐక్యరాజ్య సమితిలోని అగ్ర రాజ్యాల ఆధిపత్యం కొనసాగు తుండటం చిన్న దేశాలకు శాపంగా మారుతున్నది. అగ్ర రాజ్యాల చేతిలో ఉన్న ఐరాస తన లక్ష్యాలను నెరవేర్చలేక పోతున్నది. కాలం గడుస్తున్న కొద్దీ ఐరాస బలహీన పడుతున్నదనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. 79 ఏళ్ళ పాటు ప్రపంచ శాంతికి అవిరళమైన కృషి చేసిన ఐరాస మరో ప్రపంచ యుద్ధం రాకుండా చూడాలి. ఆ దిశగా కృషి చేస్తూ, మానవాళిని కాపాడ గలదని మనసారా ఆశిద్దాం.

# నవయుగ వైతాళికుడు గురజాడ

నవీన యుగపు వైతాళికుడు, మహాకవి, తెలుగు జాతికి భాష, సాహిత్య రంగంలో అత్యాధునిక, అభ్యుదయ మార్గాన్ని చూపించిన మహా మనీషి గురజాడ అప్పారావు. దేశమంటే మట్టికాదోయ్, దేశమంటే మనుషులోయ్...అన్న అద్భుత గీతం దేశభక్తిని పెంచినా, 'కన్యాశుల్కం"నాటకం ద్వారా సమాజంలో చిన్నతనపు చేష్టలను ప్రజల ముందుంచినా అది గురజాడకే చెల్లింది. ఆయన అత్యంత ఆధునికునిగా, రచనలు అన్నింటిలో పాత బూజును దులిపి, కొత్తదనం అందించే యత్నమే జరిగింది. గురజాడ తన రచనల ద్వారా సాంఘిక పరివర్తనకు ప్రయత్నించిన మహాకవి, తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన గొప్ప సాహితీ కారులలో ఒకరు, హేతువాది. 19 వ శతాబ్దంలోను, 20 వ శతాబ్ది మొదటి దశకం లోనూ ప్రజలందరికీ అర్ధమయ్యే జీవ భాషలో చేసిన రచనలు ఈనాటికీ ప్రజల మన్ననలను పొందు తున్నాయి. "అభ్యుదయ కవితా పితామహుడు" అని బిరుదు పొందిన అప్పారావు, తెలుగు సాహిత్యంలో వాడుక భాష ఒరవడికి కృషి చేసిన వారిలో ముఖ్యుడు. అతనుకు "కవి శేఖర" అనే బిరుదు కూడా ఉంది. గురజాడ అప్పారావు విశాఖ జిల్లా, రాయవరం (ఎలమంచిలి) లో, మేనమామ ఇంట్లో 1862 సెప్టెంబరు 21న, వెంకట రామదాసు, కౌసల్యమ్మ దంపతులకు జన్మించారు. గురజాడ అప్పారావు కుటుంబం వారి తాతల కాలంలో కృష్ణా జిల్లా గురజాడ గ్రామం నుండి విశాఖ మండలానికి వలస వచ్చింది. అప్పారావు తండ్రి విజయనగరం సంస్థానంలో పేష్కారుగా, రెవిన్యూ సూపర్వైజరు గాను, ఖిలేదారు గానూ పనిచేసారు. తన పదవ ఏట వరకు అప్పారావు చీపురుపల్లిలో చదువు కున్నారు. తర్వాత తండ్రి మరణించడంతో, విజయ నగరానికి వెళ్ళారు. ఇక్కడ చాల పేదరికంలో వారాలు చేసుకుంటూ చదువు కొన సాగించారు. ఈ సమయంలో అప్పటి ఎమ్.ఆర్.కాలేజి ప్రిన్సిపాల్ చంద్రశేఖర శాస్త్రి చేరదీసి ఉండడానికి చోటిచ్చారు. 1882లో మెట్రిక్యులేషను పూర్తిచేసి, తర్వాత 1884లో ఎఫ్. ఎ చేసారు. ఇదే సంవత్సరంలో ఏం.ఆర్.హైస్కూలులో టీచరుగా చేరారు. విజయ నగరంలో బి.ఏ చదువు తున్నపుడు వాడుక భాషా ఉద్యమ నాయకుడు గిడుగు రామమూర్తి ఆయనకు సహాధ్యాయి. వారిద్దరూ ప్రాణ స్నేహితులు. 1885లో అప్పారావు అప్పల నరసమ్మను వివాహం చేసుకున్నారు. ముగ్గురు సంతానం - ఇద్దరు కుమార్తెలూ, ఒక కుమారుడు కలిగారు. అప్పటి కళింగ రాజ్యంగా పేరుపొందిన విజయ నగరంలోనే అప్పారావు నివసించారు. విజయనగర సంస్థాన పూసపాటి గజపతి రాజులతో అతనుకు మంచి సంబంధాలు ఉండేవి. 1887లో విజయనగరం కాంగ్రెస్ పార్టీ సమావేశంలో అతను మొదట ప్రసంగించారు. ఇదే సమయంలో సాంఘిక సేవకై విశాఖ వాలంటరీ సర్వీసులో చేరారు. 1889లో ఆనంద గజపతి డిబేటింగ్ క్లబ్బుకు ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఇదే సమయంలో తమ్ముడు శ్యామలరావుతో కలిసి ఆంగ్లంలో పద్యాలు రాసారు. వీరు రాసిన ఆంగ్ల పద్యం సారంగధర, ఇండియన్ లీషర్ అవర్లో చదివినప్పుడు అందరూ



మెచ్చుకున్నారు. అప్పుడే కలకత్తాలో ఉన్న రీస్ అండ్ రోయిట్ ప్రచురణకర్త శ్రీ శంభుచంద్ర ముఖర్జీ విని, అప్పారావును తెలుగులో రచన చేయడానికి ప్రోత్సహించారు. ఆంగ్లంలో యెంత గొప్పగా వ్రాసినా అది పర భాషేనని, తన మాతృ భాషలో ఇంకా గొప్పగా వ్రాయగలరని ప్రోత్సహించాడు. ఇండియన్ లీషర్ అవర్ ఎడిటరు గుండుకుర్తి వెంకట రమణయ్య కూడా ప్రోత్సహించాడు. 1891లో విజయనగర సంస్థానంలో సంస్థాన శాసన పరిశోధకునిగా గురజాడ నియామకం పొందారు. 1897లో మహారాజా ఆనంద గజపతి చిన్న వ్యాధితో కాలం మృతి చెందాక, మహారాణి అప్పల కొండమాంబకు వ్యక్తిగత కార్యదర్శిగా, 1884లో మహారాజా కాలేజి వారి పాఠశాలలో ఉపాధ్యాయుడిగా, 1886లో డిప్యూటీ కలెక్టరు ఆఫీసులో హెడ్ క్లర్కుగా, 1887లో కళాశాలలో అధ్యాపకునిగా, 1886లో రాజా వారి ఆస్థానంలో, 1911లో మద్రాసు యూనివర్సిటీ బోర్డ్ ఆఫ్ స్టడీస్‌లో సభ్యునిగా విధులు నిర్వర్తించారు. గిడుగు రామమూర్తితో కలిసి వాడుక భాషా వ్యాప్తికి ఉద్యమించారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కన్యా శుల్కము నాటకాన్ని 1890 ప్రాంతాల్లో పూర్తి వాడుక భాషలో రచించారు. ఆ రోజుల్లో ప్రబలంగా వున్న కన్యా శుల్కము, వేశ్యా వృత్తి వంటి దురాచారాలపై విమర్శ ఈ నాటకానికి కథావస్తువు. 1892లో నాటకపు తొలి ప్రదర్శన జరిగింది. 1897లో కన్యా శుల్కము తొలి కూర్పును మహారాజా ఆనంద గజపతికి అంకితమిచ్చారు. ఇప్పుడు మనకు దొరుకుతున్న కన్యాశుల్కము రెండవ కూర్పును 1909లో రచించారు. 1892లో గురజాడ కన్యా శుల్కము నాటకాన్ని తొలిసారిగా ప్రదర్శించారు. మొదటి ప్రదర్శనకే ఎంతో పేరు వచ్చింది. దీనితో సాహిత్యంలో వాడుక భాష ప్రయోగానికి ఒక రకంగా నాంది పలికింది. సాంఘిక ఉపయోగంతో పాటు రసజ్ఞుల ఆనందానికి కూడా వాడుక భాష వాడవచ్చని ఈ నాటకం నిరూపించింది. దీని విజయంతో, అప్పారావు ఈ ఆలోచన సరళిని అవలంబించి ఇతర సాహిత్య కర్తలను వెదక సాగారు. ఈ సరళికి అతని చిన్ననాటి స్నేహితుడు చీపురుపల్లిలో తన సహాధ్యాయి అయిన గిడుగు రామమూర్తి ముఖ్యుడు. 20వ శతాబ్ది తొలి నాళ్ళలో జరిగిన వ్యవహారిక భాషోద్యమంలో గురజాడ అప్పారావు గిడుగు రామమూర్తి పంతులుతో కలిసి పోరాటం సలిపారు. వారిద్దరూ కలిసి పత్రికల్లో, సభల్లో, మద్రాసు విశ్వ విద్యాలయంలో గ్రాంథిక భాషా వాదులతో అలసట ఎరగకుండా తల పడ్డారు. గిడుగు వాదనా బలానికి, గురజాడ రచనాశక్తి వ్యావహారిక భాషోద్యమానికి వినియోగ పడ్డాయి. వాడుక భాష ప్రయోగానికి వ్యతిరేకి అయిన కాశీభట్ట బ్రహ్మయ్య శాస్త్రి కూడా ఈ నాటకం సాహితీ విలువలను ప్రశంసించడంతో అప్పారావుకు ఎంతో పేరు వచ్చింది. 1896లో "ప్రకాశిక", అన్న పత్రికను మొదలు పెట్టారు. 1897లో కన్యాశుల్కాన్ని వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, మద్రాసు వారు ప్రచురించారు. 1909లో కన్యాశుల్కం తిరగ రాసారు. 1910లో రాసిన "దేశమును ప్రేమించుమన్నా", అనే దేశభక్తి గీతం ఎంతో ప్రసిద్ధి పొందింది. 1911లో మద్రాసు విశ్వ విద్యాలయం బోర్డు అఫ్ స్టడీస్లో నియమించ బడ్డారు. అదే సంవత్సరంలో, స్నేహితులతో కలిసి ఆంధ్ర సాహిత్య పరిషత్తు ప్రారంభించారు. 1913లో అప్పారావు పదవీ విరమణ చేసారు. అప్పటి నుండి అనారోగ్యంతో బాధ పడేవారు. ఇదే సమయంలో మద్రాస్ విశ్వ విద్యాలయం వారు "ఫెలో"తో గౌరవించారు. చివరికి, 53 సంవత్సరాల వయసులో 1915 నవంబర్ 30 న గురజాడ మరణించారు. ఆయన రచించిన కన్యాశుల్కం నాడు వీధి వీధినా నాటక రూపంలో మారు మ్రోగిపోయింది. సంప్రదాయ బ్రాహ్మణ కుటుంబ నేపథ్యంలో పుట్టి పెరిగిన వ్యక్తిగా, స్త్రీల స్థితిపై సహానుభూతిని చూపటం గురజాడకు సహజమైన పరిణామం. అతి బాల్య వివాహాలూ, నిర్బంధ వైధవ్యాలూ, అతి కఠినమైన నైతిక చట్రాలూ, ఆర్థిక పరాధీనతలతో నలిగి పోతున్న ఆ స్త్రీలకు మద్దతుగా నిలవటాన్ని తన ప్రధాన కర్తవ్యంగా స్వీకరించింది ఆయన సాహిత్యం ముఖ్యంగా కన్యా శుల్కం.125 ఏళ్ల తర్వాత కూడా నేటికీ రంగ స్థలానికి వన్నెలు తెస్తూనే ఉంది. 'పుత్తడి బొమ్మ పూర్ణమ్మ' గేయ తరంగం మనుషుల మెదళ్లలో దూరి ఆలోచనలు రేకెత్తించింది. 'దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్' అంటూ కొత్త నిర్వచనమిచ్చిన తేజోమూర్తి... 'మంచి అన్నది మాల అయితే ఆ మాల నేనవుతా' అని అంటరాని తనంపై కత్తిదూసిన మానవతా మూర్తి గురజాడ! ఆయన రచనల్లోని పాత్రలు ఒక్కొక్కటి ఒక్కో సంచలనం. తెలుగు నాట సాహితీ విప్లవ ప్రకంపనలు సృష్టించిన శ్రీశ్రీ అంతటి వారే... 'నా అడుగుజాడ గురజాడ' అన్నారు. "గురజాడ 1915 లో చనిపోలేదు. అప్పుడే ఆయన జీవించడం ప్రారంభించారు" - దేవులపల్లి "కృష్ణశాస్త్రి... నాదృష్టిలో కవిత్రయమంటే తిక్కన, వేమన, గురజాడ"! - శ్రీశ్రీ ప్రాచీన భారతీయ సాహిత్యం నుంచి, పాశ్చాత్య సాహిత్యంతో లోతైన పరిచయం దాకా విస్తరించిన అధ్యయనం గురజాడది. ఫ్రెంచ్ విప్లవాన్నీ, సాహిత్యాన్నీ గురించిన అవగాహన, ఇతర దేశాల్లో జరుగుతున్న ప్రజాస్వామిక రాజకీయోద్యమాల గురించి తెలుసుకోవటమూ ఆయన దృష్టిని విశాలం చేశాయి.


# తెలంగాణ ఉద్యమ ఆదిగురువు కొండా లక్ష్మణ్


భారత స్వాతంత్ర్య పోరాటంలో, ముల్కీ ఉద్యమంలో, నిరంకుశ నిజాం వ్యతిరేక పోరాటంలో , తెలంగాణ 1969 నాటి తొలి, ఇటీవలి మలి దశ ఉద్యమాలలో కీలక పాత్రలు వహించిన, జీవితాంతం తెలంగాణ సమస్యలపై పోరాటం చేసిన తెలంగాణ పక్షపాతి దివంగత కొండా లక్ష్మణ్ బాపూజీ. ఏక కాలంలో నాలుగు భిన్నమైన, అంతర్గత సంబంధం కలిగి ఉన్న ప్రజాఉద్యమాలతో ఆయన జీవితం ముడివడి ఉన్నదని చెప్పడం సముచితం. అవి వరుసగా నిజాం వ్యతిరేక పోరాటం, వెనుకబడిన కులాల ఉద్యమం, చేనేత సహకారోద్యమం, ప్రత్యేక తెలంగాణోద్యమం. వాస్తవానికి తెలంగాణ ఉద్యమానికి ఆయన ఆది గురువు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పోషించిన పాత్ర వితం ముడివడి ఉన్నదని చెప్పడం సముచితం. 1969లో తొలి దశ పోరాటంలోనే కీలక పాత్ర పోషించి, మంత్రి పదవిని కూడా తృణ ప్రాయంగా త్యజించిన త్యాగశీలి. తెలంగాణ వాసుల కష్టాలు తీరాలంటే, ప్రత్యేక రాష్ట్ర సాధన తప్ప వేరే మార్గం లేదని భావించి, అందుకు వివిధ మార్గాలలో నిరసన స్వరాలు వినిపించాడు. అలనాటి నిజాం సంస్థానంలో ఆదిలాబాద్ జిల్లా వాంకిడి గ్రామంలో 1915 సెప్టెంబర్ 27న కొండా లక్ష్మణ్ జన్మించాడు. చిన్నతనాన తల్లిని కోల్పోగా, ప్రాథమిక విద్య ఆసిఫా బాద్ లో, హైదరాబాద్ లో న్యాయ శాస్త్ర విద్య పూర్తి చేసి, 1948లో న్యాయ వాద వృత్తి చేపట్టాడు. ఆనాడు నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమించిన వారి పక్షాన కేసులను వాదించి, గెలిపించే వాడు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నాడు. 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన , దేశంలోని అంతర్భాగమైన నిజాం ఏలుబడిలో ఉన్న తెలంగాణ, నిజాం నిత్య అకృత్యాలకు లోనైన దుస్థితిలో తెలంగాణ విమోచనోద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించాడు. 1947 డిసెంబర్ 4న నిజాం ప్రభువు పై బాంబులు విసిరిన నారాయణరావు పవార్ బృందంలో కొండా లక్ష్మణ్ కూడా నిందితుడే. కొంతకాలం అజ్ఞాతుడుగా ఉన్నాడు. నిజాం నిరంకుశ పాలన పై నిప్పుల వర్షం కురిపిస్తూ, ఆయన పాలన అంతానికి, తిరుగుబాటు బావుటా ఎగురవేసి, తొలుదొలుత వ్యూహ రచన చేసింది బాపూజీయే. 1952 లో తొలిసారి ఆసిఫాబాద్ శాసనసభ కాంగ్రెస్ అభ్యర్థిగా విజయం సాధించి, శాసనసభలో అడుగు పెట్టాడు. 1957లో చిన్న కొండూరు నుండి గెలుపొంది శాసనసన డిప్యూటీ స్పీకర్ గా బాధ్యతలు స్వీకరించాడు. 1962లో స్వల్ప తేడాతో ఓటమి పాలైనా, ప్రత్యర్థి ఆక్రమాలతో గెలిచారని కేసు పెట్టి, విజయం సాధించాడు.




1967లో భువనగిరి నుండి గెలిచాడు.1957-60 వరకు ఉమ్మడి రాష్ట్రం డిప్యూటీ స్పీకర్‌గా, అనంతరం దామోదరం సంజీవయ్య క్యాబినేట్‌లో ఎక్సైజ్, చేనేత, చిన్నతరహా పరిశ్రమల శాఖ మంత్రిగా, బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలో కార్మిక, సమాచార శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. తర్వాత సీఎం పదవికోసం పీవీ నరసింహారావుతో పోటీ పడ్డాడు. సీఎం పదవి దక్కనందుకు గవర్నర్‌గా నియమిస్తామని నాటి ప్రధాని ఇందిరాగాంధీ పిలిచి చెపితే, సున్నితంగా తిరస్కరించాడు. కాసు బ్రహ్మానంద రెడ్డి ముఖ్యమంత్రిత్వ ప్రభుత్వంలో కేబినెట్ మంత్రిగా ఉంటూ, ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ పక్షపాతిగా ఉద్యమ ఉధృతి కోసం రాజీనామా చేశాడు. 1969 మార్చి 27న తన రాజీనామాను ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డికి అందజేసిండు. దాన్ని ఆమోదిస్తున్నట్లు సీఎం ప్రకటించిండు. ఈ రాజీనామా ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని ఒక చారిత్రక మలుపు తిప్పిందని చెప్పవచ్చు. 1972లో భువనగిరి నుండి విజయం కైవసం చేసుకున్నాడు. 1973 లో పాములపర్తి వేంకట నరసింహారావు తదనంతరం ముఖ్యమంత్రి అయ్యే అవకాశం గడప తొక్కిన , ఇందిరా గాంధీ ఒప్పుకున్నా, నాటి హెూం మంత్రి ఉమా శంకర్ దీక్షిత్ పట్టు వల్ల వెంగళరావు కు ముఖ్య మంత్రి అయ్యే ఛాన్స్ దొరికింది. 1958లో హుస్సేన్ సాగర్ తీరాన భూమి కొనుక్కొని జలదృశ్యం నిర్మించు కోగా, 2002 లో చంద్రబాబు ప్రభుత్వం దాన్ని నేలమట్టం చేయించగా , కోర్టు కెళ్ళి తనకు అనుకూల తీర్పు పొందాడు. చివరకు 97వ సంవత్సరంలో 2012 సెప్టెంబర్ 21న మరణించగా , జలదృశ్యం లోనే అంత్య క్రియలు జరిగాయి. 1952లో ముల్కీ ఉద్యమంతో తెలంగాణ కోసం పోరాటం ప్రారంభించి, ప్రత్యేక రాష్ట్రం కోసం తొలి రాజీనామా చేసి, 97 ఏళ్ల పండు ముదుసలి వయసులో, ఎముకలు కొరికిన చలిని లెక్క చేయక ఢిల్లీలో దీక్ష చేసి, గాంధీ మార్గంలో శాంతియుత పోరాటాన్ని ఎంచుకుని, బాపూజీ గా పిలువబడే కొండా లక్ష్మణ్, తన ఆస్తులను , జీవితాన్ని ధారబోసి, కొండంత గొప్ప వ్యక్తిత్వం, నిబద్ధత కలిగిన రాజకీయ ఆదర్శ నేతగా గుర్తింపు నొందాడు. 2000లో మలి దశ ఉద్యమం ప్రారంభించిన కేసీఆర్‌ను ప్రోత్సహించడమే కాదు సెక్రటేరియట్ ఎదురుగా ఉన్న తన నివాస బంగ్లా జలదృశ్యంను టీఆర్ఎస్ ప్రధాన కార్యాలయానికి ఇచ్చారు. ఇక్కడే తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భవించింది. నాటి నుంచి అశోక్ నగర్‌లోని అద్దె ఇంటిలోనే కొండా లక్ష్మణ్ బాపూజీ నివసించాడు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చివరి శ్వాస ఉన్నంత వరకు చిత్తశుద్ధితో కృషి చేసి, మూడు తరాల వారధి ఉన్న తెలంగాణ రాష్ట్ర అలు పెరుగని, అవిశ్రాంత పోరాట యోధుడు బాపూజీ తెలంగాణ ప్రజానీకానికి ప్రాతఃస్మరణీయుడు.

# నటనకు ప్రాణం పోసిన అక్కినేని








**అనుకున్నది సాధించాలనే ఆశ అందరిలోనూ ఉంటుంది. కానీ ఆశను ఆశయంగా మార్చుకుని, దాన్ని సఫలీకృతం చేసుకోవడానికి అహర్నిశలూ శ్రమించే వారు అరుదుగా కనిపిస్తుంటారు. అదేకోవలోకి వస్తారు అక్కినేని. అతి చిన్న వయసులోనే సినీ రంగంలో అడుగుపెట్టిన ఆయన నటుడిగా ఉన్నత స్థాయికి ఎదిగారు. ఎన్నో విలక్షణమైన పాత్రలకు ప్రాణం పోశారు. నటనపై ప్రాణం నిలిపేవారు. అందుకే ఆయన నటించిన పాత్రలు అజరామరం. ఆయన 100వ జయంతి ఈ సందర్భంగా ఆయన జ్ఞాపకాల విశేషాలు ఎన్నో...**

కృష్ణాజిల్లా గుడివాడ తాలూకా వెంకటరాఘవపురంలో అనే మారుమూల పల్లెలో వెంకటరత్నం, పున్నమ్మ దంపతులకు తొమ్మిదో సంతానంగా జన్మించారు అక్కినేని. ఆడపిల్లలు లేని పున్నమ్మ నాగేశ్వరరావుని ఆడపిల్లగా అలంకరించి 'నా కూతురు' అంటూ ఆ ముద్దు తీర్చుకునేవారు. ఓ సారి స్కూల్ వార్షికోత్సవంలో 'హరిశ్చంద్ర' నాటకం వేస్తున్నారు. అందులో చంద్రమతి పాత్ర వేసే కుర్రాడు హఠాత్తుగా హ్యాండ్ ఇవ్వడంతో ఆ పాత్ర ఎవరితో వేయించాలా అని ఆలోచిస్తున్న వారికి అక్కినేని గురించి తెలిసింది. ఆయన సరేననడంతో అతి చిన్నవయసులోనే చంద్రమతి పాత్రతో తొలిసారిగా రంగస్థల ప్రవేశం చేసే అవకాశం ఆయనకి లభించింది. ఆ వేషంతో అందరి ప్రశంసలు అందుకున్నారు. ఆ ప్రశంసలు అక్కినేని అన్నయ్య రామబ్రహ్మంలో కొత్త ఆలోచనలు రేకెత్తించాయి. చదివించడం కన్నా నాటకాల్లో చేరిస్తే రాణిస్తాడన్న అంచనాకు వచ్చి ఆ విషయం తల్లితో చెప్పారు రామబ్రహ్మం. ఆమెకి కూడా అదే మేలనిపించింది. ఐదేళ్ల వయసులో తండ్రి పోవడం, అన్నదమ్ములు వేరుపడటం వంటి పరిణామాల నేపథ్యంలో అక్కినేనికి అండగా నిలిచారు రామబ్రహ్మం. చదువుకోవాలంటే డబ్బు కావాలి. ఆ డబ్బు లేకపోవడంతో నాటకాల్లోకి వెళ్లక తప్పలేదు అక్కినేనికి. అందుకే చదువుకోవాలన్న అభిలాషని అణచుకుని అభినయ కళకు తనని తాను పూర్తిగా అర్పించుకున్నాడు బాల అక్కినేని. అయితే ఒక విద్యార్థి చదువు విషయంలో ఎంతటి శ్రద్ధాసక్తులు కనబరుస్తాడో, అక్కినేని అభినయ అభ్యాసంలో కూడా అంతే శ్రద్ధ, క్రమశిక్షణ కనబరిచే వారు. అన్న రామబ్రహ్మం కేవలం నాటకాల్లోనే కాకుండా సినిమా ఛాన్సుల కోసం కూడా ప్రయత్నం చేయడంతో 1941లో పి.పుల్లయ్య దర్శకత్వంలో రూపుదిద్దుకున్న 'ధర్మపత్ని' చిత్రంలో బాలనటునిగా నటించారు అక్కినేని. కుర్రాడు హుషారుగా, చలకీగా కనిపించడంతో ఆ సినిమాలో ఆయన మీద రెండు క్లోజప్ షాట్స్ కూడా తీశారు పుల్లయ్య. ఆ సినిమా విడుదలైన తరువాత మళ్లీ నాటకాలకే అంకితమయ్యారు అక్కినేని. 'హరిశ్చంద్ర'లో చంద్రమతిగా, మాతంగ కన్యగా, 'విప్రనారాయణ'లో దేవదేవిగా, 'జరాసంధ'లో సత్యభామగా, 'తులసీ జలంధర'లో తులసిగా నటించిన అక్కినేని పేరు నానాటికీ సమాజంలో మారుమోగేది. ఆడా.. ఆడు మామూలు తాగుబోతు కాదురోయ్. దేవదాసే'... 'ఏంట్రా.. దసరా బుల్లోడులా టిప్ టాప్‌గా తయారయ్యావ్. ఎక్కడి కెళ్తున్నావేంటీ?'... ఈ తరహా మాటలు ఎన్నో ఏళ్ల నుంచి తరచూ మన ఇళ్లల్లో వింటూనే ఉంటాం. ఆ మాటల్లోని 'దేవదాసు', 'దసరా బుల్లోడు' ఎవరు? ఇంకెవరు మన అక్కినేని నాగేశ్వరరావు! తను సినిమాల్లో పోషించిన పాత్రలకు ఆయన సమకూర్చిపెట్టిన శాశ్వతత్వం అది!! పిరికితనంతో పార్వతిని పొందలేక భగ్న ప్రేమికుడిగా మారి, తాగుడికి బానిసై, తీవ్ర అనారోగ్యంతో చనిపోయే దేవదాసుగా అక్కినేని ప్రదర్శించిన అభినయం అనితర సాధ్యం. చిత్రమేమంటే 'దేవదాసు' పాత్ర అక్కినేనికి ఎంతటి ఘనకీర్తి తెచ్చిందో, ఆ పాత్ర అంతగా ఒక చెడు వ్యసనానికి ప్రతీకగా నిలిచిపోయింది. ఎవరైనా తాగుతున్నారని తెలిస్తే 'ఏరా దేవదాసు అవుదామనుకుంటున్నావా?' అనీ, ఎవరైనా వీర తాగుబోతు కనిపిస్తే 'ఏంట్రా, మరీ దేవదాసులా ఈ పని?' అనీ అనడం సర్వ సాధారణమై పోయింది. అక్కినేని ఆ పాత్ర పోషించి ఆరు దశాబ్దాలు గడిచినా, ఇప్పటికీ 'దేవదాసు' ఉపమానం నిలిచే ఉండటం ఆ పాత్ర గొప్పదనం! ఆ పాత్రను పోషించిన అక్కినేని గొప్పదనం!! చదువు పక్కకు వెళ్లినా నాటకరంగంతో మొదలు పెట్టి సినీరంగంలో తనదైన ముద్ర వేశారు.

# హరిహరవీరమల్లు కోసం పవన్ అడుగులు

## రెగ్యులర్ షూటింగ్‌లోకి పాల్గొనేందుకు ఓకే



పవన్ కల్యాణ్ కథానాయకుడిగా రూపొందుతున్న పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచర్ మూవీ 'హరి హర వీరమల్లు'. రెండు భాగాలుగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. తొలి భాగానికి సంబంధించి చిత్రీకరణ ముగింపు దశకు చేరుకుంది. ఏడాదిగా పవన్ రాజకీయాల్లో బిజీగా ఉండటంతో ఈ సినిమా మిగిలిన చిత్రీకరణ వాయిదా పడుతూ వస్తోంది. పవన్ పాత్రకు సంబంధించి 20 రోజుల షూట్ మాత్రమే మిగిలిఉంది. దీంతో తన సన్నివేశాలను పూర్తి చేసేందుకు పవన్‌కల్యాణ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఉప ముఖ్యమంత్రిగా తీరిక లేకుండా ఉన్న ఆయన సినిమా షూటింగ్‌కు తాజాగా సమయాన్ని కేటాయించారు. ఈనెల 23న విజయవాడలో 'హరిహర వీరమల్లు' కొత్త షెడ్యూల్ ప్రారంభం కానుంది. ఇందులో పవన్ సహా కీలక నటీనటులు పాల్గొంటారు. హాలీవుడ్ స్టంట్ డైరెక్టర్ నిక్ పాల్ ఆధ్వర్యంలో భారీ యాక్షన్ సన్నివేశాలు షూట్ చేయనున్నారు. జ్యోతికృష్ణ దర్శకత్వంలో పాన్ ఇండియాగా తెరకెక్కనున్న ఈ మూవీ ఈ ఏడాది చివరికి ప్రేక్షకుల ముందుకురానుంది. షూటింగ్ కోసం విజయవాడ పరిసర ప్రాంతాల్లో బ్లూమ్యాట్ సెట్‌ను సిద్ధం చేశారు. అందులోనే దర్శకుడు జ్యోతికృష్ణ ముఖ్య తారాగణంపై కొన్ని కీలక సన్నివేశాల చిత్రీకరణ చేస్తున్నారు. మరో మూడు రోజుల్లో పవన్ కూడా సెట్‌లో అడుగుపెట్టనున్నారు. దీనికి తగ్గట్లుగానే మరోవైపు నిర్మాణానంతర పనుల్ని చకచకా పూర్తి చేస్తున్నారు. రెండు భాగాలుగా రానున్న ఈ మూవీ తొలిభాగం 'హరి హర వీరమల్లు పార్ట్ 1: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో విడుదల కానుంది. అనుపమ్‌ఖేర్, బాబీ దేవోల్, నిధి అగర్వాల్, నోరాహి ఫతేహి, విక్రమ్ జీత్, జిషుసేన్ గుప్త తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం: ఎం.ఎం.కీరవాణి, నిర్మాత: ఎ.దయాకర్ రావు, సమర్పణ: ఏ.ఎం.రత్నం.

# ఓటిటిలోకి వచ్చేసిన మారుతీనగర్ సుబ్రమణ్యం




రావు రమేశ్ ప్రధాన పాత్రలో రూపొందిన 'మారుతీనగర్ సుబ్రమణ్యం' సినిమా నెల రోజుల్లోపే డిజిటల్ స్ట్రీమింగ్‌కు వచ్చేసింది. ఇంద్రజ , అంకిత్ కొయ్య, రమ్య పసుపులేటి, హర్షవర్ధన్, అన్నపూర్ణమ్మ, ప్రవీణ్, అజయ్ ఇతర పాత్రల్లో నటించగా లక్షణ్ కార్య దర్శకత్వం వహించాడు. ప్రముఖ క్రియేటివ్ దర్శకుడు సుకుమార్ భార్య తబిత ఈ చిత్రానికి సమర్పకురాలిగా వ్యవహరించింది. ఆగస్టు 23న థియేటర్లలోకి వచ్చిన ఈ మూవీ అద్భుతమైన టాక్‌తో మంచి విజయం సాధించింది. కథ విషయానికి వస్తే.. మారుతీనగర్‌లో నివసించే ఓ నిరుద్యోగి సుబ్రమణ్యం (రావు రమేష్). చాలా ప్రభుత్వాలకు ప్రయత్నించినా ఏది రాదు. చివరకు టీచర్ జాబ్ వచ్చినప్పటికీ అది కాస్త కోర్టులో ఉండడంతో 25 సంవత్సరాలు ఏ పనీ లేకుండా భార్య కళారాణి (ఇంద్రజ) జీతం మీద ఆధార పడుతుంటాడు. అలాంటిది సడన్‌గా ఓ రోజు అనుకోకుండా సుబ్రమణ్యం అకౌంట్‌లో రూ.10 లక్షల డబ్బు జమ కావడంతో ఎగిరి గంతేస్తారు. తొందరలో తమ జల్సాల కోసం తండ్రీ కొడుకులిద్దరు ఆ డబ్బును ఖర్చు చేస్తారు. ఈ క్రమంలో అసలు విషయం తెలిసి ఏం చేశారు, ఇంతకీ ఆ డబ్బు ఎవరిది? వారి అకౌంట్‌లో ఎందుకు పడింది, అర్జున్, కాంచనల ప్రేమ విజయవంతం అయిందా ? సుబ్రమణ్యం ప్రభుత్వ ఉద్యోగం పరిస్థితి ఏమైందన్నదే కథ.

# ఏఎన్నార్ శత జయంతి వేడుకలు...

## మెగాస్టార్‌కి అవార్డు ప్రకటన

నటసామ్రాట్, పద్మవిభూషణ్ అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి సందర్భంగా ఎన్ఎఫ్‌డీసీ-నేషనల్ ఫిల్మ్ ఆర్కైవ్ ఆఫ్ ఇండియాతో కలిసి 'ఏఎన్నార్ 100 %-% కింగ్ ఆఫ్ ది సిల్వర్ స్క్రీన్' ఫిల్మ్ ఫెస్టివల్‌ని ఫిల్మ్ హెరిటేజ్ ఫౌండేషన్ నిర్వహిస్తోంది. అభిమానులు, కుటుంబ సభ్యుల సమక్షంలో ఏఎన్నార్ ఐకానిక్ ఫిలిం 'దేవదాసు' స్క్రీనింగ్‌తో ఈ ఫెస్టివల్ గ్రాండ్‌గా ప్రారంభమైంది.

ఈ ఫిల్మ్ ఫెస్టివల్‌లో 'దేవదాసు' (1953), 'మిస్సమ్మ' (1955) 'మాయాబజార్' (1957), 'భార్య భర్తలు' (1961), 'గుండమ్మ కథ' (1962), 'డాక్టర్ చక్రవర్తి' (1964), 'సుడిగుండాలు' (1968), 'ప్రేమ్ నగర్' (1971), 'ప్రేమాభిషేకం' (1981) 'మనం' (2014) సహా ఏఎన్నార్ ల్యాండ్‌మార్క్ సినిమాలను దేశవ్యాప్తంగా ప్రదర్శించనున్నారు. ఫిల్మ్ హెరిటేజ్ ఫౌండేషన్, అన్నపూర్ణ స్టూడియోస్ సంయుక్తంగా ఈ 10 మాస్టర్ పీస్ మూవీ ప్రింట్‌లను 4కేలో పునరుద్ధరించడానికి చొరవ తీసుకున్నాయి. అద్భుతమైన క్వాలిటీతో ఈ క్లాసిక్స్‌ని ప్రేక్షకులు ఆస్వాదిస్తున్నారు. ఇక ఇవాళ (శుక్రవారం) అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి వేడుకలను అక్కినేని కుటుంబం ఘనంగా నిర్వహించింది. అన్నపూర్ణ స్టూడియోస్‌లోని అక్కినేని విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఇరు రాష్ట్రాలలోని అక్కినేని అభిమానులు అన్నపూర్ణ స్టూడియోస్‌కి తరలివచ్చి అక్కినేనికి శ్రద్ధాంజలి ఘటించారు. అక్కినేని కుటుంబ సభ్యులు.. అభిమానులతో కలిసి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా 600 వందల మంది అభిమానులకు దుస్తులు బహూకరించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అక్కినేని నాగార్జున మాట్లాడారు.




"నాన్నగారు నవ్వుతూ మాకు జీవితాన్ని నేర్పించారు. అందుకే ఆయన పేరు తలచుకుంటే నవ్వుతూనే ఉంటాం. శివేంద్ర గారికి థ్యాంక్స్. దేవదాస్‌తో పాటు మరికొన్ని సినిమాలు చూడబోతున్నారు. వాళ్లు చేసిన బ్లాక్ అండ్ వైట్ ప్రింట్స్ అద్భుతంగా ఉన్నాయి. ఆడియెన్స్‌కి వండర్ ఫుల్ ఎక్స్‌పీరియన్స్ ఉంటుంది. 31 సిటీల్లో ఈ ఫెస్టివల్ చేస్తున్నారు. నార్త్‌లో ఫెంటాస్టిక్ రెస్పాన్స్ వస్తోందని శివేంద్ర చెప్పడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. గోవా ఇంటర్ నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ లో నాన్న గారి పేరు మీద ఒక చాప్టర్ చేస్తున్నారు. ఈ విషయంలో చాలా హ్యాపీగా ఉంది" అని అన్నారు.

### ఈ ఏడాది ఏఎన్నార్ అవార్డు చిరంజీవికి...

"పోస్టుమాస్టర్ జనరల్ బీఎస్ రెడ్డి గారికి థ్యాంక్స్. ఈ శత జయంతి రోజున నాన్న గారి స్టాంప్ రిలీజ్ చేయడం చాలా అనందంగా ఉంది. ఈ వేడుకకు వచ్చిన అందరికీ పేరుపేరునా థ్యాంక్యూ యూ సో మచ్. శత జయంతిని పురస్కరించుకొని రెండు తెలుగు రాష్ట్రాల్లోని నాన్న గారి సీనియర్ అభిమానులు రక్తదానం, అన్నదానం లాంటి మంచి కార్యక్రమలు చేశారు. వారందరికీ థాంక్ యు వెరీ మచ్. మీ ప్రేమ అభిమానం మర్చిపోలేనేది. ప్రతి రెండేళ్లకు ఏఎన్ఆర్ అవార్డ్ ఇస్తున్నాం. ఈ ఏడాది ఏఎన్ఆర్ అవార్డ్ చిరంజీవి గారికి ఇవ్వాలని నిర్ణయించుకున్నాం. ఈ విషయం చెప్పగానే చిరంజీవి గారు చాలా ఎమోషనల్ అయ్యి హగ్ చేసుకున్నారు. ఏఎన్ఆర్ గారి శత జయంతి ఏడాదిలో ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని చెప్పారు. దీనికంటే పెద్ద అవార్డ్ లేదని అన్నారు. అమితాబ్ బచ్చన్ ఆ అవార్డ్‌ను చిరంజీవి గారికి ప్రదానం చేస్తారు. అక్టోబర్ 28న ఈ ఫంక్షన్ చేస్తున్నాం. అందరికీ ధన్యవాదాలు" అని నాగార్జున వెల్లడించారు.కాగా ఈ కార్యక్రమంలో అక్కినేని నాగచైతన్య, అక్కినేని అఖిల్, సుమంత్, సుశాంత్, అమల అక్కినేని, నాగ సుశీల, సుప్రియా యార్లగడ్డతో పాటు అక్కినేని కుటుంబ సభ్యులంతా పాల్గొన్నారు.

# కమలహాసన్ థగ్‌లైఫ్... షూటింగ్ పార్ట్ పూర్తి




ఉలగనాయగన్ కమల్‌హాసన్ కాంపౌండ్ నుంచి వస్తోన్న తాజా చిత్రం 'థగ్ లైఫ్'. లెజెండరీ డైరెక్టర్ మణిరత్నం డైరెక్షన్‌లో వస్తోన్న థగ్ లైఫ్‌లో ఐశ్వర్యలక్ష్మి, త్రిష, ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. కోలీవుడ్ స్టార్ యాక్టర్ శింబు కీలక పాత్రలో నటిస్తుండగా.. గౌతమ్ కార్తీక్, జోజు జార్జ్, దుల్కర్ సల్మాన్, జయం రవి ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. నేటితో థగ్ లైఫ్ షూటింగ్ పూర్తయింది. అంతేకాదు ఈ మూవీ డిజిటల్ రైట్స్ రూ.149.7 కోట్లకు అమ్ముడుపోయాయి. ఈ మొత్తం కోలీవుడ్ సినీ చరిత్రలోనే అత్యధికం కావడం విశేషం. థగ్ లైఫ్ చిత్రాన్ని 2025 వేసవి కానుకగా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. కమల్ హాసన్ క్రేజ్ ఎలా రేంజ్‌లో ఉందో తాజా వార్త మరోసారి చెప్పకనే చెబుతోంది. కొత్త ఆరంభ సమయం.. కొత్త థగ్ కు స్వాగతం పలికే సమయం.. అంటూ మేకర్స్ షేర్ చేసిన శింబు వీడియో ఇప్పటికే నెట్టింటిని షేక్ చేస్తోంది. మణిరత్నం టీం ఇప్పటికే థగ్ లైఫ్ టీంతో డిజైన్ చేసిన వీడియో సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ మూవీకి ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని కమల్ హాసన్-ఉదయనిధి స్టాలిన్ సమర్పణలో రాజ్‌కమల్ ఫిలిం ఇంటర్నేషనల్, రెడ్ జియాంట్ మూవీస్, మద్రాస్ టాకీస్ బ్యానర్లపై కమల్ హాసన్-ఆర్ మహేంద్రన్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613